# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



2వపేజీలో...




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 06, సెప్టెంబర్, 2022 16 పేజీలు


## భోజనంలో బల్లిపడి విద్యార్థినులకు

# తీవ్ర అస్వస్థత



33 మందికి ఫుడ్ పాయిజన్

8 మందిని ఎంజిఎంకు తరలింపు

నలుగురి పరిస్థితి విషమం



2 లో..

**వరంగల్ ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 5 :** హాస్టల్ విద్యార్థుల భోజనంలో బల్లి పడి విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హాస్టల్‌లో విద్యార్థులు రాత్రి భోజనం తింటున్న క్రమంలో బల్లి భోజనంలో తారసపడింది. అప్పటికే హాస్టల్‌లో సగానికి పైగా విద్యార్థులు భోజనం చేయగా 33మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

## చెరువులు, కుంటలపై

# మత్స్యకారులకే హక్కు ఉంటుంది

- చేపల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన
- ఘన్‌పూర్ రిజర్వాయర్‌లోకి 9.26లక్షల చేప పిల్లల విడుదల
- పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



2వ పేజీలో...

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లు ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఉచిత చేపపిల్లను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం డివిజన్‌కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ మత్స్యశాఖ జనగామ జిల్లా వందశాతం రాయితీపై చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ బండప్రకాష్, జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్‌వద్దజాతయీ రహదారి పక్కనగల ప్రభుత్వ స్థలంలో తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.25లక్షల

## విద్యలో జిల్లాను నెంబర్‌వన్ స్థాయిలో నిలపాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు



16లో...

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** విద్యలో జనగామ రాష్ట్రంలో పదవస్థానంలో ఉందని, నంబర్‌వన్ స్థానంలో నిలుపాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. సోమవారం సూర్యాపేట రోడ్డులోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో స్వర్గీయ మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# మోసపూరిత టిఆర్ఎస్ పాలనకు కాలంచెల్లు



2 లో..

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పాలన తథ్యం

అవినీతి కుటుంబ పాలనకు వీడ్కోలు

**వరంగల్ ,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని తెరాసా కుటుంబ పాలన సాగిస్తుందని కేంద్ర మంత్రి బిఎల్ వర్మ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో, నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన లోక్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఇంచార్జిగా తనను నియమించిందని ఈ మూడు పార్లమెంట్ స్థానాలను గెలిపించే బాధ్యత తనకు అప్పగించారని అందులో భాగంగానే ఈ రోజు నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బీఎస్‌వర్మ మాట్లాడుతూ నేను కూడా ఒక రైతు బిడ్డనే రైతుల సమస్యలు నాకు తెలుసు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

# చెరువులు, కుంటలపై మత్స్యకారులకే హక్కు ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి..)

అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న చేపల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గొర్రెలకు వ్యాక్సిన్ పంపిణీ చేశారు. అనంతరం ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని తాటికొండ రోడ్డుకు స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో వందశాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న 9,26,000ఉచిత చేప పిల్లలను రిజర్వాయర్‌లో విడుదల చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ 75సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏనాడు ఏ ప్రభుత్వం కూడా ముదిరాజులకోసం ఏమి చేయలేదు కానీ ఏడున్నర సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బీసీలలో ముదిరాజులు సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నారని, వారు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని, వారు అన్నిరంగాలలో ముందుండాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. అందుకే వారిలో ఆర్థికపరిపుష్టి పెంపొందించేందుకు ఏడుసంవత్సరాలుగా ముదిరాజుల కోసం ఉచిత చేపపిల్లలు, ఉచిత రొయ్యపిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఏరాష్ట్రంలో లేనివిధగా ఉచిత చేపప్లిలలను ఇచ్చే కార్యక్రమం మధ్యదళారుల చేతిలో మోసపోకుండా ప్రతీ సంవత్సరం దాదాపు కోటి చేప పిల్లలను ఇచ్చి అనేకరకాలుగా వాటిపోషణకోసం వాటిని పట్టడంకోసం వలలు ఇవ్వడం, పట్టిన చేపలను అమ్మడానికి వాహనాలు, మార్కెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. క్వాలిటీ కలిగిన పెద్దసైజులో ఉన్నటువంటి చేపపిల్లలను సరఫరా చేయాలని డీఎఫ్ఓకు సూచించారు. మిషన్‌కాకతీయ ద్వారా 46వేల చెరువుల పునరుద్దరణ చేయడం, చెరువుకట్టలు మరమ్మతులు చేయడంలాంటి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం పలుసందర్భాలో అభినందించినప్పటికీ ఈ పథకాల నిర్వహణకోసం ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటివరకు 26,778వేల చెరువులలో చేపపిల్లలు పోయడంతోపాటు 125కోట్లతో 620సొసైటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బండప్రకాష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్నికులాల వారికి సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశంతో ముదిరాజులకు ఉచిత చేపపిల్లలు, రొయ్యలు పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొదటిసారి నియోజకవర్గ కేంద్రంలో ఇంతపెద్దఎత్తున చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. చేపలు పట్టుటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాదవశాత్తు చెరువులో మృతిచెందితే ఐదులక్షల బీమాసౌకర్యం సీఎంకల్పించారన్నారు. ముదిరాజులకు ఉచిత చేపపిల్లల పంపిణీ ద్వారా 2015నుంచి నేటివరకుసుమారుగా 24వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ మత్స్యకారుడు మత్స్యసొసైటీలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్నిసంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి మన రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అన్నికులాలను గౌరవిస్తూ ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లల పంపిణీ, దళితులకు దళితబంధు, కురుమ గొల్లవారికి గొర్రెల పంపిణీ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ రాష్ట్రకమిషనర్ లచ్చిరాంనాయక్, జిల్లా జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు టి.సురేష్‌కుమార్, డీఎఫ్ఓ నాగులు, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, గుర్రం రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు, జిల్లానాయకులు బూర్లశంకర్, గోనెల ఉపేందర్, గోనెల రాజయ్య పాల్గొన్నారు.





## మోసపూరిత టిఆర్ఎస్ పాలనకు కాలంచెల్లు

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ హయాంలోనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటను దళారుల చేతుల్లో ఉందన్నారు. రైతులు పండించిన పంటను నేరుగా అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలన్నింటిని దళారుల చేతుల్లో అప్పగించిందని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి మోడి కేంద్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని పథకాలను ప్రచారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నారన్నారు. జన్‌దన్ ఖాతాలు తెరిచి రైతులకు ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిందని ఆయన వివరించారు. కిసాన్ సమ్మాన్ నిధిని ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటును అందిస్తున్నామని తోడ్పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు రోజు రోజుకు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రైతులను ఆదుకోవాలని ఫసల్ బిమ యోజన పథకాన్ని ప్రవేశపెడితే తెలంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా బాదకరమన్నారు. వర్షాల కారణగా రైతులు ఇబ్బంది పడుతుంటే వారికి పంట నష్టం కూడా చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. పేదలకు వైద్యం ఖరీదు అవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయుశ్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తే రాష్ట్రంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. దేశంలో రైతుల యొక్క ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.

### రేషన్ షాపుల పరిశీల....

నెక్కొండ మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలోని రేషన్‌షాపులను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించి రేషన్ అందరికి వస్తున్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ఇచ్చేటువంటి రేషన్‌ను రాష్ట్రం ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతుందని ఆయన అన్నారు. రేషన్‌లో కేంద్రం ఇచ్చేటువంటి వాటను మరిచిపోయి రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు ప్రచారం చేస్తుందని దీనిని ప్రజలు నమ్మబోరని ఆయన అన్నారు. గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడుతూ రేషన్ గురించి వివరణ ఇవ్వడం జరిగింది.

### గణపతిని దర్శించుకున్న కేంద్రమంత్రి....

స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లోని యువ యూత్ వారి ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని కేంద్ర మంత్రి బెఎల్ వర్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

### వీఆర్ఏల వినతిపత్రం....

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని నెక్కొండ మండల కమిటి లోక్‌సభ ప్రవాస్‌యోజన ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మత్రి బీఎల్ వర్మకు వీఆర్ఏల సంఘంనెక్కొండ కమిటీ వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.

### రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ....

రైతు వ్యతిరేక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా 4935 రైతు ఆత్మహత్యలు జరిగాయని అన్నారు. ఒక్క సిద్దిపేటలోనే 624మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన విమర్శించారు. రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం రైతులు చాలా ఇబ బ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 42 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు. తెలిపారు. కేసీఆర్ కుటుంబ పాలనకు చరమ్మ గీతం పాడటానికి రాష్ట్ర ప్రజలందరు సంసిద్ధులై ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాజాపా జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు విటల్ నాయక్, బిజెపి నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, గటిక అజయ్‌కుమార్, తిరుపతిరెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్

**బయ్యారం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల ద్వారా ఆదాయాన్ని మరింత పెంపొందించుకోవాలని రాష్ట్ర గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం మండలంలోని కోటగడ్డ గ్రామంలో బయ్యారం పెద్ద చెరువులో జిల్లా కలెక్టర్ కె. శశాంకతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రా ష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని కుల వృత్తుల సంక్షేమానికి నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు దీంతో ఆదాయం లభిస్తుందని ఇప్పటికే చెరువులను మిషన్ కాకతీయ ద్వారా మరమ్మత్తు చేయడం జరిగిందన్నారు. మత్స్యకారుల సంఘాలలో సభ్యత్వం కోరే వారికి అవకాశం కల్పించి సొసైటీల ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఇల్లందు మారె ్కట్ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచులు కోటమ్మ, వెంకన్న, మత్స్యశాఖ జిల్లా అధికారి ఎ. నాగవాణి, తదితరులు పాల్గొన్నారు.

## భోజనంలో బల్లి పడి విద్యార్థినులకు తీవ్ర అస్వస్థత





(మొదటి పేజీ తరువాయి..)

వారిని వెంటనే సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరళించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో 8మంది వరంగల్‌లోని ఎంజిఎంలోకి తరలించగా 4 విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఈ సంఘటన గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరళివెళ్లారు. విద్యార్థుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. విద్యార్థులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్05:**

మణుగూరు మండలంలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పర్యటించి కుటుంబ సభ్యులను కోల్పోయిన, ప్రమాదంలో గాయపడిన పలు కుటుంబాల వారిని పరామర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత మణుగూరు మండలం సుందరయ్యనగర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన సామా సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆదర్శ నగర్‌లో ఇటీవల మృతిచెందిన మల్లెమొగ్గల అనసూర్యమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సమతి సింగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పిల్లల మర్రి బ్రహ్మాజీరావు కుటుంబ సభ్యులను, మణుగూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన నున్నా సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మణుగూరు గ్రామంలో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కూచిపూడి బాబును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని తోగ్గూడెం గ్రామంలో పలు కుటుంబాల వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ అధైర్య పడవద్దు అండగా ఉంటానని ఆయా కుటుంబాల వారికి పొంగులేటి ధైర్యం చెప్పారు.

# రౌడీ షీటర్లపై పోలీసుల ప్రత్యేక నిఘా

### -గొడవల్లో తలదూర్చితే చర్యలు తప్పవు
### -వరంగల్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లపై ఆరా





వరంగల్ క్రైమ్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

వరంగల్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్ల కదలికలపై వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్ఆధ్వర్యంలో ప్రత్యే నిఘా ఏర్పాటు చేశారు. సొమవారం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ముష్క శ్రీనివాస్, ఇంతేజార్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్, మట్వాడా ఇన్స్పెక్టర్ సీహెచ్ రమేష్లు తమ తమ పోలీస్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లపై ఆరా తీసి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నగరంలోని రౌడీ షీటర్లు సివిల్ భూ తగాదాల్లో పాల్గొంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సత్ప్రవర్తన రోజు ఇంతేజార్గంజ్ పోలీస్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను ఇన్స్పెక్టర్ మల్లేశ్ పలిచి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. పంచాయితీల్లో గొడవలోల్ల గాని తలదూర్చితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లు వారి వారి వ్యాపారాలు చేసుకోవాలని, చిల్లర గొడవలో తలదూర్చితే కేసులు నమోదు చేయాల్సి వస్తుందన్నారు. రౌడీ షీటర్లపై ఫిర్యాదులు వస్తే కఠినంగా శిక్షిసానతమని మంచి ప్రవర్త కోసం సంబంధిత తహశీల్దార్ ముందు బైండోవర్ చేసి హామీ తీసుకున్నారు. రౌడీ షీటర్లపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, అనుమానిత వ్యక్తులు, అల్లరి మూకలుప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా స్థానిక పోలీసులకు వందకు సమాచారం అందించాలని సూచించారు. కౌన్సిలింగ్కు రాని రౌడీ షీటర్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కదలికలను గుర్తిస్తున్నామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పేకాట ఆడుతూ బట్టబయలైన బడాబాబులు

దామెర,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



పేకాట ఆడుతూ... బడా వ్యక్తులు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే దామెర మండలంలోని వరంగల్ భూపాలపట్నం జాతీయ రహదారికి పక్కన ఉన్న ఎన్ఎస్సార్ పాల డైరీ, స్కూల్స్, హోటల్స్ అధినేత నాయిని సంపత్రావు ఇంట్లో పేకాట ఆడుతూ పలువురు పట్టుబడ్డారు. ప్రస్తుతం నాయిని సంపత్రావు పరారీలో ఉన్నాడు. మిగతా వారిని వరంగల్ టాస్క్ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు నిందితుల నుంచి 8 సెల్ఫోన్స్, సుమారు రూ.3.60లక్షల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. పెట్టుబడిన పేకాట రాయుళ్లు ప్రస్తుతం ఆత్మకూరు పోలీస్టేషన్లో ఉన్నారు.

## అక్షరాస్యత పెరగాలి

### - కేయూ వీసీ ఆచార్య టి.రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:




అక్షరాస్యత పెరగాలి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్నిపురస్కరించుకుని విశ్వవిద్యాలయ విద్యా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రణధీర్రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అక్షరాస్యత పెంపుపై మరింత పరిశోధన జరగాలని, గుణాత్మక విద్యపై దృష్టిసారించాలని, బడ్జెట్లో విద్యపై మరిన్ని నిధులు కల్పించాలని, ఉపాధ్యాయులు గ్రంథపఠనం చేయాలని, సమాజాభివృద్ధి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి, ఆచార్య రామనాథ్కిషన్ మాట్లాడారు. ఆచార్య తాటికొండ రమేష్ డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర ఉద్యోగులు, విభాగ పరిశోధకులతోపాటు ఎంఈడీ, బీఈడీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జలసాల కాపర్ దొంగలను పట్టుకున్న పోలీసులు

జనగామ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:



జల్సాలకు అలవాటుపడి గ్రామాలలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోకాపర్ వైరును దొంగిలించి జల్సాలు చేస్తున్న దొంగలను జనగామ పోలీసులు పట్టుకున్నారు. ఈసంఘటనపై జనగామ ఏసీపీ కె.దేవేందర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లాకు చెందిన ఆలేటి గంగరాజు, జనగామ జిల్లాకు చెందిన పి.సిద్దయ్య ఇద్దరు నిందితులు జల్సాలకు అలవాటుపడి జిల్లాలోని వివిధ గ్రామాలలో విద్యుత్ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్వైరును దొంగిలించి ఇతరులకు అమ్ముకుని సొమ్ము చేసుకునేవారు. ఇందులో భాగంగాజనగామ బస్టాండ్ప్రాంగణంలో పోలీసులు నిర్వహించిన తనిఖీలలో అనుమా నాస్పదంగా కనిపించిన ఇద్దరిని పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా వీరు ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్వైరును దొంగిలించి అమ్ముకుని జల్సాలకు పాల్పడుతున్నారని తేలిందన్నారు. ఈ క్రమంలో వీరిపై గతంలోనూ జనగామ, రఘునాథపల్లి, స్టేషన్ఘన్పూర్, వర్ధన్నపేట పోలీస్స్టేషన్లలో కేసులు నమోదయి ఉన్నాయని, ప్రస్తుతం 168కేజీల రాగివైరు గుర్తుతెలియని వ్యక్తులకు అమ్ముకోగా దానితో వచ్చిన లక్షా 35వేల రూపాయలు, ఇద్దరి నింఇతులను తీసుకుని జల్సాలు చేసుకుంటుండగా 35వేలు పోలీసులు స్వాధీనం చేసుకుని ఇద్దరి నిందితులను వైద్యపరీక్షల నిమిత్తం జనగామ కోర్టులో రిమాండ్ చేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. కేసును చేధించిన జనగామ పట్టణ సీఐ ఎలబోయిన శ్రీనివాస్యాదవ్, ఎస్ఐ ప్రవీణ్లను ఏసీపీ, డీసీపీలు అభినందించారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఏసీపీ కిరణ్కుమార్

నయీమ్ నగర్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:



వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్జోషి ఆదేశాల మేరకు హన్మకొండ సబ్డివిజన్ పరిధిలో ఉన్న మూడు పోలీస్స్టేషన్లు అయిన హన్మకొండ, సుబేదారి, కేయూసీ పోలీస్స్టేషన్ల పరిధిలో ఉన్న వివిధ నేరాలు చేసి రౌడీషీట్ ఉన్న సుమారు 50మంది రౌడీషీటర్లకు హన్మకొండ సబ్డివిజన్ ఏసీపీ కిరణ్కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని, తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్టప్రకారం శిక్షకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సుబేదారి ఇన్స్పెక్టర్ షుకూర్, కేయూసీ ఇన్స్పెక్టర్ దయాకర్ స్థానిక ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పత్తిపంటను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

ధర్మసాగర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని ముప్పారం శివారులో పత్తి పంటను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు దేవునూర్ గ్రామానికి చెందిన పోడిశెట్టి ప్రతాప్ చెప్పిన వివరాల ప్రకారం తనకు ముప్పారం శివారులో రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. దానిలో పత్తిసాగుచేస్తున్నానని రోజువారిగా ఆదివారం పత్తిచేను వద్దకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు అందజా 20 గుంటల వరకు పతినతచేనును పూర్తుగా పీకేసి కొంత పత్తి చెట్లను ధ్వంసం చేశారని అప్పులు చేసి ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చే సమయంలో పంటను ధ్వంసంచేశారని బోరున విలపించారు. ఇట్టి విషయం స్థానిక పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దళిత కుటుంబానికి చెందిన నాకు న్యాయం చేసి పత్తిపంటను ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకొని నా కుటుంబానికి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

దామెర, సెప్టెంబర్ 5 , ప్రభాతవార్త



మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గోల్కొండ సురేందర్ (37) తండ్రి కొమురయ్య దాదాపు 13 క్వింటాళ్ల పీడీఎస్ ప్రజావాణి వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా తరళించడానికి తన ఇంటి ముందు పట్టుకొని సిద్దంగా ఉండగా పట్టుకొని సదరు నిందితుడిని బియ్యం బస్తాలను పీఎస్కు తరళించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావుపూలే సెంటర్ఫర్ రీసెర్చ్ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ సంచాలకులుగా డాక్టర్ శోభారాణి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:



కేయూలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్ఫార్మేషన్ కేంద్రానికి ఇన్చార్జి సంచాలకులుగా తెలుగు విభాగ పార్ట్టైం లెక్చరర్ డాక్టర్ కె.శోభారాణిని నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి ఉత్తర్వులుజారీచేశారు. డాక్టర్ శోభారాణి 2011వ సంవత్సరం నుంచి తెలుగు విభాగ పార్ట్టైం లెక్చరర్గా ఉన్నారు. ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ కె.శోభారాణిని అభినందించారు

## మిత్రుడి కుటంబానికి ఆర్థికసాయం

రఘునాథపల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

మండలంలోని మేకలగట్టు గ్రామంలో వృత్తిపరంగా ఆర్ఎంపీ డాక్టర్గా పనిచేస్తున్న పగిడిపల్లి కనకరాజు అనారోగ్యంతో మరణించిన సందర్భంగా వారి స్నేహితులు 1989-90పదవ తరగతి బ్యాచ్ ఖిలాషాపురం పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఆలేటి సురేందర్రెడ్డి, రాజిరెడ్డి, మహిపాల్, అశోక్, మేఘమాల, సుమతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. .

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కాశిబుగ్గ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
సమాజానికి నిజమైన రక్షకుడిగా మనందరికీ విద్యాబుద్ధులు నేర్పే గురువు అని అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని 18వ డివిజన్‌కార్పొరేటర్ వస్కుల బాబు అన్నారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యాబుద్ధులు అందించే ఉపాధ్యాయుడుమూడో గురువు అని అందుకే పెద్దలు మాతృదేవోభవ, పితృదేవో భవ ఆచార్య దేవో భవ అన్నారు. ఇంతటి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, గురువ జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేదావి



విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జయంతి సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రతాప్ నగర్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు పాల్గొని గురువు గొప్పదనం, ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టత తెలియచేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీటీఏ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, లయన్స్ క్లబ్ భద్రకాళి అధ్యక్షులుతాళ్లపల్లి ప్రకాష్‌ను ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రధానోపాధ్యాయులు, భద్రకాళి లయన్స్ క్లబ్ ట్రెజరర్ కే.భిక్షపతి కలిసి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతోఘనంగా సత్కరించి అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.



## ఉత్తములను సన్మానించిన ఇన్నర్ వీల్‌క్లబ్ కార్యవర్గం

**-వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన పలువురికి సన్మానం**

**-గురుపూజోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం**

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
బల్దియా పరిధిలోని 22వ డివిజన్ పరిధి బ్యాంక్‌కాలనీలో గల ఇన్నర్‌వీల్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి బండారు భార్గవి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువరుని ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈసమావేశానికి నగరానికి చెందిన ప్రముఖ గైనకాలజిసస్ట డాక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఇన్నర్ వీల్ క్లబ్ ఎల్లపుడూ ముందు వరసలో ఉంటుందని, గురుపూజోత్స వం రోజున చక్కటి కార్యక్రమం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని భారత రత్న దేశ తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్స వం జరుపుకుంటూ గరువులను సన్మానించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తల్లిదండ్రుల తరువాత అంతటి ప్రాధాన్యం గురువుకి ఇవ్వడం వారి గొప్పతనానికి నిదర్శమని, దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేనుమొదటగా గురువుకే నమస్కరిస్తానన్నారు. అనంతరం రైల్వే డ్రైవర్ శ్యాం లాల్ మీనన్, నర్సు పుష్పలత, పలివేల్పు పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్, రోటరీ క్లబ్ సెక్రటరీ అనంతుల కుమార్, పోస్ట్‌మ్యాన్ మహేష్‌లను కార్యవరనగ సభ్యులు శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిసిలు సుమతి నాయుడు, విజయగోపాల్ ఫాస్ట్ ప్రెసిడెంట్‌లు సుజాత, సుభద్ర, మీరాబాయి, ఏసీ మెంబరు వల్లమ్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

**-జిల్లా అధ్యక్షులు ఎండీ సాధిక్**

**మాముసూర్,, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తూ సంక్షేమ పథకాలను మరుగున పడేస్తున్న లేబర్‌కోడ్‌లను హక్కులను కాలరాస్తూ కార్మిక జీవితాల పట్ల స్పష్టమైన వైఖరి లేకుండా వ్యవహ రిస్తుందని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం యొక్క హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండీ సాధిక్ అన్నారు. ఈ కార్మిక జీవిత కష్టాలను ప్రభుత్వాలకు తెలియజేయడానికి, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయాన్ని ప్రశ్నించడానికి, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి ఈ నెల 18న ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియంలో జరగబోయే జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో ప్రతి గ్రామం, ప్రతి మండలం, వివిధ సంఘాల అడ్డా కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ ఉద్దేశం బోగల్ కార్డులు రద్దుచేయాలి,అసలైన కార్మికులకు పథకాలు అందాలి. 60 సంవత్సరాలపైబడిన కార్మికునికి ఫించన్ సౌకర్యం కల్పించాలి. ప్రతి కార్మికునికి ఈఎస్ఐ హాస్పటల్ సౌకర్యం, భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న అసలైన కార్మికులకు జీవితకాలం లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కొనసాగించాలని, హన్మకొండ జిల్లాలో భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయాలి కార్మిక సమస్యలు కార్మిక హక్కులను సాధించుకోవాలంటే అన్ని రంగాల కార్మికులు ఏకం కావాలి కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలిన సాధిక్ పిలుపునిచ్చారు.

## నగేష్‌ను సన్మానించిన నాగుర్ల వెంకన్న

**నడికూడ,ప్రభాతవార్త:**
ఆరెకుల సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్‌ను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకన్న శాలువాతో సత్కరించారు.హన్మకొండ జిల్లా కేంద్రంలో జిరిగిన ఆరెకుల సంఘం సమావేశానికి నాగుర్ల వెంకన్న హాజరయ్యారు.ఇందులో భాగంగా నగేష్‌ను సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా వెంకన్నకు నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరెకుల నాయకులు వరికెల కిషన్‌రావు,శివాజి.పేర్వాల లింగమూర్తి,బాపూరావు,దీపక్ కమిటి సభ్యులు మరియు నడికూడ మండల ఆరెకుల నాయకులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి

**కాశిబుగ్గ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
కరీంనగర్ రోడ్డులోభగవత్ దర్శనానికి వెళ్తూ ప్రమాదవశాత్తు కరీంనగర్ జిల్లా మానకొండూరు వద్ద మృతి చెందిన కాశిబుగ్గ, ప్రాంతానికి చెందిన వరంగల్ ఉమ్మడి జిల్లా పద్మశాలి యువజన సంఘం మాజీ అధ్యక్షులు మామిడాల సురేందర్ వారి సతీమణి మాధవి అంతిమయాత్ర సోమవారం తిలక్ రోడ్‌లోని వారి నివాస గృహం నుంచి కాశిబుగ్గ హిందూ ముక్తిస్థల్ వరకు నిర్వహించిన అంతిమ యాత్రలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందుసురేందర్ మాధవి పార్థీవ దేహాలకు గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పూలమాలలు వేసి సంతాపం ప్రకటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ గుండుసుధారాణి మాట్లాడుతూ మామిడాల సురేందర్ పద్మశాలి సామాజిక వర్గానికి అనేక సేవలందించారన్నారు. వారి పిల్లలు విదేశాలలో ఉన్నత చదువులు చదువుకొని స్థిరపడుతున్న సమయంలో వీరు మృతి చెందడం పట్ల వీరి పిల్లలు మనోవేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పిల్లలకుమనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, కార్పొరేటర్లు గుండు పూర్ణచందర్, బస్వరాజు



కుమారస్వామి, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండు విజయ్‌రాజ్, తెలంగాణరాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం సమన్వకర్త వడ్నాల నరేందర్, పోపా రాష్ట్ర వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం సమన్వయ కర్త వడ్నాల నరేందర్, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకులు డీఎన్‌మూర్తి, ఆకెన వెంకటేశ్వర్లు, ఆడెపు రవీందర్, గోరంట్ల రాజు, బేతి అశోక్, మార్గం ఎల్లయ్య, పెరుమాల్ల లక్ష్మణ్, గంజి సాంబయ్య, కటకం విజయ్‌కుమార్, బైరి బొందిలింగంతోపాటు టీఎన్‌జీఓస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కేఎంసీ పీడి ప్రభాకర్ రెడ్డి, ఏవివి పిడి బరుపాటి గోపితో పాటు మహబూబియా హైస్కూల్‌కు చెందిన మిత్రులు, బంధువులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు, అభివృద్ధినిచూసి టీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**-ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**-వరంల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**మామునూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ నక్కలపల్లి గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన సుమారు 50మంది నాయకులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను నమ్మి వచ్చిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ చేరికలు తెరాస ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, అక్కపెల్లి స్పందన్ గౌడ్, డివిజన్‌యూత్ అధ్యక్షులు జన్ను భరత్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాటికాయలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**-ఉపాధ్యాయులకు సన్మానం**

**ధర్మసాగర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
మండలంలోని తాటికాయల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కేక్ కోసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తారా బాయి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ సర్వేపల్లి రాదాకృష్ణ సేవలను కొనియాడారు. ప్రపంచలోనే అత్యంత పవిత్రమైన వృత్తి అయిన ఉపాధ్యాయ వృత్తిలో పనిచేయడం పట్ల గౌరవంగా ఉందని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, విజయరాణి, రాధిక, రవికుమార్, మనోజ్, ప్రసాద్, జనార్ధన్, మహా ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ పట్ల మహేష్, కనుకటి యాదగిరి, బొల్లేపాక రాజేష్, బొల్లేపాక సంపత్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా

**వేలేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయారు. ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించారు. అందరూ కలిసి రూ. 15వేలు మిత్రుడి కుటుంబానికి అందజేసి తమ స్నేహాన్ని చాటుకున్నారు. వేలేరుమండలం లోని పీచర గ్రామానికి చెందిన పోలు రాజు ఇటీవల చనిపోయాడు. అనతికి భార్య, ఇద్దరుకుమారులున్నారు. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న అతని 2008-09 పదవతరగతి బ్యాచ్‌మిత్రులందరూ కలిసి సోమవారం రాజు



ఇంటికి వెళ్లి మృతుడి భార్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాష, చందర్ రావు, రాంచందర్, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గౌరవ ప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి

## జిల్లా పరిషత్‌చైర్మన్ సుధీర్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: సమాజంలో గౌరవప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి అని జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్ అన్నారు. సోమవారం గురుపూజోత్స వం సందర్భంగా అంబేద్కర్ భవన్లో గురుపూజోత్స వం ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ గుండు సుధారాణి కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్, వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వినయ్‌కృష్ణ, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమకొండ డా.బి.గోపీలు హాజరయ్యారు. వరంగల్ జిల్లాకు చెంది 50మంది ఉపాధ్యాయులను, 46 మంది హనుమకొండ జిల్లాకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, మెమంటోతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులు గుణగుణాలు, సంస్కారం, విద్యాభోధనలు నేర్పడంలో కీలక భూమిక అన్నారు. విద్యార్థులతో ఒకే



స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా వారికి విద్య బోధనలు చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా విద్యా బోధనలు ఉండాలని అన్నారు. తాను చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యాసించారని తన తల్లి ఇప్పటికి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతుందని గుర్తు చేస్తున్నారు. సమాజంలో విద్యా, వైద్య వృత్తులు అత్యంత పవిత్రమైన వృత్తులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓబీ రంగయ్యనాయకుడు, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ వినయ్ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# శివనాగేశ్వర్‌రావుకు మార్గదర్శి అవార్డు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



గత కొన్ని సంవత్సరాల నుండి కవులకు, రచయితలకు, కళాకారులకు అధ్యాపకులకు, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచినటువంటి వారికి పలు రకాల అవార్డులు ఇస్తు ప్రోత్సహిస్తున్నటువంటి మదర్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం డా.సర్వేపల్లి రాదకృష్ణ జయంతి సందర్భంగా హనుమకొండ ఎక్సైజ్‌కాలనీకి చెందిన ప్రముఖ విద్యావేత్త 2003లో అధ్యాపక వృత్తిలో వచ్చి ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది 20 సంవత్సరాల అనుభవంలో ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన శివనాగేశ్వరావు, మార్గదర్శి అవార్డు ప్రశంస పత్రంతో ఎక్సైజ్ కాలనీలో ఆదర్శ పాఠశాలలో ఘనంగా సన్మానిచారు.

# ఆరె కుల సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ

ఆరె కుల సంఘం అభివృద్ధికి, పటిష్టతకు కృషి చేయాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో బాల సముద్రంలోని ఆరె సంఘ భవనంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ మండల కమిటీల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు హింగె శివాజీ అధ్యక్షతన జరిగినది.మఖ్యఅతిథిగా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు,ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ అతిథిగా జిల్లా ప్రధాని కార్యదర్శి వజ్ర కిషన్ రావు పాల్గొన్నారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో భవిష్యత్తులో హనెమకొండ జిల్లాలో ఆరె సంక్షేమ సంఘం పటిష్టతను కుల అభివృద్ధికి చేపట్ట వలిసిన దిగువ అంశాలపై పైన తీర్మానం చేయడం జరిగింది.ఆరె కుల విద్యార్థులకు విద్యా



ప్రాముఖ్యత మండల స్థాయిలో ఆరె కుల విద్యార్థులకు ప్రేరణ,శిక్షణ తరగతులు.ప్రతి గ్రామ,మండల కేంద్రాలలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల స్థాపన. ప్రతి గ్రామ,మండల కుల సంఘ భవనాల నిర్మాణం.ఆరె,ఆరె క్షత్రియ, ఆరె మరాట వివరణ మొదలగు అంశాలపై పైన ఏకగ్రీవ తీర్మాణం ఆమోదించడం జరిగింది. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిని తీసుకొని అన్ని రంగాలలో ఆరె కులాస్తులు అభివృద్ధి చెందాలి.ఆరె సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కమిటీ చేసే కార్యక్రమాలు అన్ని జిల్లాలకు ఆదర్శంగా ఉన్నాయి.వారికి నా ప్రత్యేక అభినందనలు అన్నారు.మన పెద్దల కృషి ద్వారా బాల సముద్రంలో భవన నిర్మించుకోవడం జరిగింది వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు స్పందించి వివిద మండలాల కమిటీల ఎంతో శ్రమకు ఓర్చి ఎస్ఎస్‌సి ,ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు సన్మానం చేసి నందున ఆరె సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ మండల అధ్యక్షలకు సన్మాణం చేయడం జరగింది.ఈ కార్యక్రమాంలో సమావేశానికి హాజరైన ఆరె కుల జర్నలిస్టులను సన్మాని ంచడం జరిగింది.దామెర మండల అధ్యక్షులు హింగె బాబురావు వ్రాసిన ఆలోచన అనే పుస్తక ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొల్లూరి కండేరావు, పేర్వాల లింగమూర్తి, వాడికారి బాబురావు, కుడ్లే మనోహర్ రావు, లోనె దీపక్, జి.సకిన్, సుధాకర్, అంబీరు, శ్రీనివాస్, హింగె బాస్కర్, వివధ మండల కమిటీల సభ్యులు, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది.

# డీల్లీకి తరలిన కాంగ్రెస్ నేతలు

ప్రబాతవార్త ప్రతినిధి, హన్మకొండ

హన్మకొండ మరియు వరంగల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థిలపై ఢిల్లీలో



ఎఐసిసి పెద్దలు మరియు తెల ంగాణ రాష్ట్ర ఇంచార్జి మానికం ఠాకూర్‌కు,గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ రావు తదితరులు వివరించారు.ఢిల్లీలో ఆదివారం రాంలీలా మైదానంలో జరిగిన మహాదర్నాలో పాల్గొనడానికి వచ్చిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ రావు సామవారం ఢిల్లీలో ఎఐసిసి పెద్దలు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మానికం ఠాకూర్ మరియు టిపిసిసి లను కలిసి హన్మకొండ వరంగల్ జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా నుండి టిపిసిసి కార్యదర్శి వైద్యుల కమార్ యాదవ్, ఆదిలాబాద్ జిల్లా నాయకులు రఘునాథ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మండలం నుంచి ముగ్గురు ఎంపిక

శాయంపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త: హన్మకొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శాయంపేట మండలం నుంచి ముగ్గురు ఉపా ధ్యాయులు ఎంపిక య్యారు. శాయంపేటకు చెందిన ఆర్.సదాకర్, మైలారం ఎంపీయుపీఎస్ కు చెందిన కె.సంధ్య, కొత్తగట్టు సింగారం ఎంపీయుపీఎస్‌కు చెందిన హిందీపండిట్ కె.కిరణ్మై ఉన్నారు. సోమవారం హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ చేతులమీదుగా వారు పురస్కారం అందుకున్నారు. వీరికి పీఆర్‌టీయు మండలశాఖ, శాయంపేట అధ్యక్షులు తోట రాజయుగంధర్, ప్రధానకార్యదర్శి సుధాకర్ రాథోడ్ శుభాకాంక్షలు తెలియచేశారు.



# ఘనంగా ఆచార్య బన్న ఐలయ్యకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు5, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా యూనివర్సిటి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బన్న ఐలయ్యను అతని పరిశోధక విద్యార్థులందరు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తన మీద మీరు చూపించే ప్రేమ అభిమానం ఎప్పటికి మర్చిపోనని, తన ఆశిస్సులు మీకు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. తన దగ్గర ఇప్పటికీ 21పీహెచ్‌డీలు, 24ఎంఫిల్ పూర్తయ్యాయని, ఇంకా ఆరు పీహెచ్‌డీలు, నాలుగు ఎంఫిల్ కొనసాగుతున్నాయన్నారు. అత్యధికంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. పరిశోధక విద్యార్థులు డాక్టర్ మంథని శంకరయ్య, డాక్టర్ కర్రె సదాశివుడు, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్‌సుజాత ప్రసాద్, ప్రమీల, స్వప్న పాల్గొన్నారు.

# సమాజ దిశానిర్ధేశనలో అధ్యాపకుల పాత్ర అనిర్వచనీయం

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ

సమాజ దిశానిర్ధేశనలో అధ్యాపకుల పాత్ర అనిర్వచ నీయమైనదని కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మల్లికాంబ మనో వికాస కేంద్రం చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. మానసిక వికలాంగులను తీర్చిదిద్దడంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం చేపడుతున్న వికాస చర్యలు అపూర్వమన్నారు.ఉపాధ్యాయులుగానే కాక,తల్లిదండ్రులు దిశా నిర్ధేశకులుగా పిల్లల మనో వికాసానికి ఎంతగానో పరితపిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల వికాసంలో పాలు పంచుకుంటున్న ఉపాధ్యాయులను కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కావ్య సత్కరించారు.అలాగే ఫౌ ండేషన్ పక్షాన విద్యార్థులకు నోట్ పుస్తకాలు,స్టేషనరీ వస్తువులను ఆమె బహుకరించారు.ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల, మాజీ కార్పొరేటర్ కేసిరెడ్డి మాధవి కూడా పాల్గొన్నారు.



# ఘనంగా గురుపూజోత్సవం

శాయంపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త: గురుపూజోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాలలో సర్పంచ్‌కందగట్ల రవి అధ్యక్షతన నిర్వహించిన సభలో విద్యార్థులు తమ గురువులపై ఉన్న భక్తిభావాన్ని తెలిపే విధంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సీతాలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్ది సమాజానికి అందించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని, ఎంతో గర్వకారణం అన్నారు. సర్పంచ్ రవి మాట్లాడుతూ గురువులు చెప్పింది విని వారు చూపిన మార్గంలో వెళ్లినప్పుడు భవిష్యత్ బంగారు మయం అవుతుందని, పాఠాలు మాత్రమే కాక జీవితపాఠాలుకూడా ప్రబోధించే ఉపాధ్యా యులను సత్కరించుకోవడం మన అదృష్టమన్నాఉ. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు తమ ఆట,పాటలతో గురుభక్తిని చాటుకోవడం అందరిని ఆకర్షించింది. ఈకార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ దిడ్డి రమేష్, రమేష్‌గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీఈడీ శిక్షణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిరుపేద జీవితాలకు భరోసానిస్తున్న ఆసరా పెన్షన్లు

నర్సంపేట,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

నిరుపేద జీవితాలకు ఆసరా పెన్షన్లు భరోసనిస్తున్నాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల మంజూరు చేసిన 10 లక్షల నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్సంపేట మండలంలోని ఇటుకలపల్లి, ఇప్పల్ తండా, ఏనుగుల తండా, గ్రామాలకు చెందిన 246 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను, స్వయంగా లబ్ధిదారులక గ్రామాలకు వెళ్లి కార్డులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కళ్లలో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి కేసీఆర్



లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 12 వేల కోట్ల రుపాయలను పింఛన్ల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నేరుగా అబ్ధిదారుల గ్రామాలకు వెళ్లి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వారికి కార్డులను అందజేయడం జరిగింది. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల సంఖ్య అరకోటికి చేరిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పెన్షన్లు ఇస్తున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు ఇస్తామనీ స్పష్టం చేశారు. నూతన పెన్షన్ కార్డులను మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కి, తమ గ్రామాలకు స్వయంగా వచ్చి కార్డులను అందజేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పెన్షన్ కార్డులను అందుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, సంబంధిత అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కుటుంబ పాలన అంతం తధ్యం

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాభోయే ఎన్నికల్లో పతనం కావడం ఖాయమని కేంద్ర సహకార సహాయ మంత్రి బిఎల్‌వర్మ అన్నారు. సోమవారం పట్టణంలోని సిటిజన్‌క్లబ్‌లో ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం లబ్ధిదారులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన గుండాగిరి పాలన కొనసాగుతుందని అన్నారు. ఉత్తర ప్రదేష్ రాష్ట్రంలో అఖిలేష్‌యాదవ్ సర్కారును ఏవిధంగానైతే గద్దె దించారో తెలంగాణలో సైతం టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారన్నారు. ప్రధానమంత్రి మోడి కేంద్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని పథకాలను ప్రచారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందన్నారు. ఆర్థికంగా ఇబ్బంది



పడుతున్న చిరువ్యాపారులను ఆదుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ముద్ర లోన్ల ద్వారా వడ్డీ లేకుండా రూపాయలు పదివేల ఆర్థిక సహాయం అందించి ఆదుకుందన్నారు. అదేవిధంగా కిసాన్ సమ్మాన్ నిది ద్వారా రైతులకు పెట్టుబడిసాయంగా ఏడాదికిరూపాయలు ఆరువేలు ఇస్తుందన్నారు. అదేవిధంగా లోక్ సమాజ్ యోజన పథకాన్ని తెలంగాణరాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టామని పైలెట్ పథకం క్రింద వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలను అమలు చేస్తున్నామన్నారు. దేశ అభివృద్ధి, దేశ సమగ్రత కోసం ప్రధానమంత్రి మోడి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాడన్నారు. ప్రపంచాన్ని అగ్రగామిలో నిలపడంలో



ముందున్నారన్నారన్నారు. దేశంలో అన్ని కులాలు, మతాలు, అన్నివర్గాల ప్రజలను ఆర్థికంగా భలోపేతం చేసి దేశాన్ని ముందుకు నడిపించే లక్ష్యం కోసమే బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాభోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు, యువ నాయకుడురాణా ప్రతాప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, నల్లబెల్లిసుదర్శన్, జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని పట్టణంలోని జెడ్పిఎస్ఎస్ మోడల్ స్కూల్ గురుపూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై ఉపాధ్యాయులను అభినందించి వారికి శాలువాలను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఎస్ఎస్ పాఠశాల సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు భాస్కర్ పిన్న(ఎన్ఆర్ఐ), తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్‌ను విజ్‌డమ్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. రామాలయ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతిని సన్మానించారు. మాంటీస్సోరి హైస్కూల్‌లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డిని విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించారు.

## చెన్నారావుపేటలో

చెన్నారావుపేటలో సర్వేపల్లి రాధకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలు చేపట్టారు. రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. సిద్దార్థ గురుకుల విద్యాలయంలో చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ సర్వేపెల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వీరభద్రయ్యను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. మందపల్లి ప్రాథమిక పాఠశాలలో రాదకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులు



గురువులను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కర్ణ కంటి రాంమూర్తి, ఉపాధ్యాయులు ఎం.ఎ. అజీజ్, మహేష్, సుశీల, లీలావతి, వెంకన్న, కుమార్, పీఈటి ఐలయ్య, మధుసుదన్, అప్పాల నిర్మళ, అంగన్‌వాడీ టీచర్ గ్రేస్ యూసూబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ....

నెక్కొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, లో ఇంఛార్జి ప్రిన్సిపాల్ చందా రమణాకర్, జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ యం. బాబు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ సెప్టెంబర్ 5న జన్మించారు. ఆయన జన్మించిన రోజును దేశ వాసులు టీచర్స్ డే గా జరుపుకుంటారు. 1962 నుంచి 1967 వరకు దేశ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో కొందరు విద్యార్థులు, స్నేహితులు రాధాకృష్ణన్‌ను కలిసి ఆయన జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకు ంటామని పేర్కొన్నారు. 1962లో సర్వేపల్లి రాధాకృష్ణన్ బారత రాష్ట్రపతి అయిన తరువాత కొందరు శిష్యులు మరియు మిత్రులు, పుట్టిన రోజు జరపడానికి అతని వద్దకు వచ్చినప్పుడు నా పుట్టిన రోజును వేరుగా జరిపే



బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉపాధ్యాయ వృత్తి పట్ల తన ప్రేమను చాటారు. అప్పటినుండి ఆయన పుట్టిన రోజును భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, అధ్యాపకేతర బంధం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో....

మ ండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులను విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు సోమవారం గురుపుజోత్సవాన్ని పురస్కరించుకొని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గ్రహీతలకు పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. మొత్తంగా మండలంలోని గురుపూజోత్సవ వేడుకలు అంబరాన్ని అంటే విధంగా ఘనంగా జరిగాయి.

# నర్సంపేట వార్త



## దళిత బంధు పథకం దేశ చరిత్రలో చారిత్రాత్మకం



నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

దళిత మందు పథకం దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మకమని మాలమహానాడు వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు అన్నారు. సోమవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఆర్అండ్‌బి అతిథి గృహంలో మాలమహానాడు ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం నర్సంపేట మండలం అధ్యక్షుడు ఆసోద నర్సింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబందు పథకాన్ని అడ్డుకోవడానికి బిజెపి కుట్ర చేస్తోందని, పథకాన్ని అడ్డుకోవాలని చూస్తే బిజెపికి దళిత సామాజిక వర్గం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 1500 మందికి దళిత బందు పథకం విస్తరించాలని, మొదటి విడుతగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుండి 500 మంది చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల మందికి దళితబందు పథకం అమలు చేయాలని నిన్న జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోతి విష్ణు, కునమల్ల కమలాకర్, పత్రి కుమార్; కడగండ్ల యాకయ్య, ఈద విజేందర్ అన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలి



నల్లబెల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని ప్రతి వ్యక్తి తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని వాటిని వినియోగించుకోవాలని మూడో దశ తనిఖీ అధికారి దుగ్గొండి పంచాయతీ అధికారి ఎం. శ్రీధర్‌గౌడ్ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని రేలకుంట గ్రామంలో సోమవారం స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని స్వచ్ఛభారత్ క్రింద నిర్మించుకున్న లబ్ధిదారుల మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామస్తులకు మరుగుదొడ్ల వినియోగంపై ఇంకుడుగుంతల వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆరుబయట మలవిసర్జన సామాజిక నేరమని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకొని స్వచ్ఛ భారత్‌ను విజయవంతం చేయాలని ఆయన గ్రామస్తులకు కోరారు. అనంతరం గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి పిఆర్ఏఇ హరిదాస్యం వెంకటేశ్వర్లు, స్థానిక పంచాయతీ కార్యదర్శి రామారావు, నందిగామ ముచ్చింపుల తండా కొండాయిల్‌పల్లి, రేలకుంటతండాల పంచాయతీ కార్యదర్శులు రాజు అనిల్, విష్ణువర్ధన్, ప్రశాంత్ స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

## వికలాంగులు రాయితీ పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే తెలంగాణ ఆర్టీసి బస్సులో ప్రయాణించేందుకు రాయితీ పాస్‌లను దివ్యాంగులకు సద్వినియోగ పర్చుకొని ఆర్థిక స్వాలంబన పొందాలని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం సూచించారు. మండల కేంద్రంలోని నర్సంపేట ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల రాయితీ పాస్‌ల శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. శిబిరం ఇంచార్జి బస్‌పాస్ కోఆర్డినేటర్ దేవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగగా సర్పంచ్ రాజారాం చేతుల మీదుగా దివ్యాంగులకు 40 శాతం రాయితీ బస్‌పాస్‌లను అందించారు. ఈ శిబిరం రెండు రోజులు కొనసాగుతుందని మండలంలో ఉన్న మొత్తం దివ్యాంగులకు ఈ పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

**ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు**

**35 మంది ఉత్తములకు ఘన సన్మానం**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

*ములుగు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*

సెప్టెంబర్ 5 చాలా ముఖ్యమైన రోజని, డా. సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవం జాతీయ స్థాయిలో నిర్వహించుకోవడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోలాట నృత్యాలతో విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో అధికారులు, ఉపాధ్యాయులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కార్యక్రమాని న ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధకృష్ణ జయంతి సందర్భంగా జాతీయ



ఉపాధ్యాయల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అభినందనలు తెలిపారు. ములుగు జిల్లా గ్రామీణ జిల్లా ఇలాంటి జిల్లాలో విద్యార్థులను చదువుపట్ల తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇటీవల జిల్లా నుండి జాతీయ స్థాయిలో అవార్డు పొందిన కందాల రామయ్య ఉపాధ్యాయుని లాగ చాలా మంది ఉపాధ్యాయులు జాతీయ స్దాయిలో అవార్డు పొందాలని కోరారు. గత రెండు సంవత్సరాలు కోవిడ్ కారణంగ విద్యార్థులకు చదువుపట్ల నష్టం జరిగిందని, ఈ సంవత్సరం పాఠశాలలు పున: ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన విధి గ్రామంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో, వారి రిపోర్టు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లకుండా ప్రైవేటే పాఠశాలకు ఎందుకు వెళుతున్నారో కారణాలు లోటపాట్లను వెతికి వాటిని సవరించుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో మన ఊరు బడి లో భాగంగా 125 పాఠశాలలను ఎంపిక 106 పాఠశాలల్లో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, పూలమాల శాలువతో సుమారు



35 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటి కో ఆర్డినేటర బద్దం సుదర్శన్ రెడ్డి, ములుగు ఎంఈఓ శ్రీనివాస్, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కమిటీ సభ్యులు తౌటం రమేష్, రమాదేవి, అనంతుల సురేందర్, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాలు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ వెంకటాపూర్‌లో ఘనంగా గురుపూజోత్సవం

**హాజరైన ఎంపీడీఓ, ఎస్సై, ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపకులు**

*వెంకటాపూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :*

టీచర్స్ డేను పురస్కరించుకొని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం అధ్యక్షతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం జరిగింది. వెంకటాపూర్ ఎస్సై తాజొద్దీన్, ఎంపీడీఓ శ్రీనివాస్, ప్రియనేస్తం ట్రస్టు ఫౌండర్ పింగిలి నాగరాజు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్‌లు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబురావు హాజరైన ఈ సమావేశంలో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు తీసుకున్న ఒదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ్‌లతో పాటు ఉపాధ్యాయులు అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమునలను శాలువాలు, పూలమాల వేసి మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు. కాగా సమావేశానికి వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*పాలకుర్తి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవోకార్యాలయంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులను వారిసేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని వావిలాల గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మదార్, ఎంపీడీవో అశోక్‌కుమార్, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, గంటపద్మ, ఉపాధ్యాయసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

**- గురుభక్తిని చాటుకున్న పూర్వ విద్యార్థులు:**

**స్టేషన్‌ఘన్‌పూర్:**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రతిభ ట్యుటోరియల్‌లోచదివిన 2001-02 బ్యాచ్ విద్యార్థులు 20సంవత్సరాలు గడిచిన సందర్భంగా టీచర్స్‌డేను పురస్కరించుకుని సోమవారం విద్యనేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపకలు అందచేసి గురుభక్తిని చాటుకున్నారు. కార్యరక్రమంలో ఉపాధ్యాయులు గంగుల గంగాధర్‌రెడ్డి, సుంచు మధుకర్, కొంతం కిష్టయ్య, పూర్వ విద్యార్థులు తిరుపతిరెడ్డి, అనిల్‌రెడ్డి, సైదులు యాదవ్, వెంకటరాజం, బాలరాజు, గోవింద్, ఇసాక్, రమేష్‌బాబు పాల్గొన్నారు.



# షణ్ముఖి ఫిల్లింగ్‌స్టేషన్ ప్రారంభం

*రఘునాథపల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి భారత్‌గ్యాస్ కార్యాలయం పక్కన మండలకేంద్రంలో వై.కుమార్‌గౌడ్, కోళ్ల సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన షణ్ముఖి ఫిల్లింగ్‌స్టేషన్‌ను కంచనపల్లి చైర్మన్ చీమలపాటి రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. సోమవారం పెట్రోల్ బంక్ వద్ద వేదపండితుల పూజా కార్యక్రమం అనంతరం పెట్రోల్ బంక్‌ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించి కస్టమర్లను పెంపొందించుకోవాలని అన్నారు. కార్య క్రమ ంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు, మాజీ జడ్పీటీసీ మార జోడు రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# సత్య గురుకుల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జెడ్పి కో ఆప్షన్

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సోమవారం ' సత్య గురుకుల్ ' కార్యక్రమాన్ని సోమవారం జెడ్పి కో ఆప్షన్




సభ్యురాలు వలియాబి సలీం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నారని విద్యార్థులు వీటిని సధ్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాక్షించారు. పరిసరాల అపరిశుభ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సత్య గురుకుల్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అందరి భాగస్వామ్యంతో గురుకులాల్లో పరసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సత్యగురుకుల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బందితో కాలిసి పరిసరాలను ఆమె శుభ్రపరచే కార్యక్రమంలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిన్సిపల్ వసుందర, కాటారం ప్రిన్సిపల్ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ మరియు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**ఇంచార్జి ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్**

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :*



విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ది విజ్ఞానం అనే జ్యోతులుగా అందించే దివ్వేలు ఉపాధ్యాయులేనని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ రాజేంధ్ర ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పవణ్ రాజ్, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, వెంకటేష్, భిక్షం, శంకర్, నరేష్, ఉపేందర్, రాజు, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

**ములుగు టౌన్, ప్రభాతవార్త**
ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుండి వచ్చిన మొత్తం 35 దరఖాస్తులను కలెక్టర్ నేరుగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో వివిధ శాఖల్లో పెండింగ్ ఉన్న అర్జీలను సత్వరమే పరిస్కరించాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు.అధికారులు సమయపాలన పాటించాలని పనిదినాలలో పనులు పెండింగ్‌లో లేకుండా పూర్తి చేయాలని అన్నారు.ఉద్యోగులు ములుగు వెలుగు యాప్‌లో హాజరు తప్పనిసరని అన్నారు. ప్రజావాణి ఆర్జీలు ఏయో శాఖలో పెండింగ్‌లో ఉన్నాయో వాటి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉంటే వాటి వివరాలు కారణాలను ప్రజలకు అందించాలని అన్నారు.గుడుంబా నియంత్రణకు ఎక్సైజ్‌శాఖ కృషి చేయాలని అన్నారు.అనంతరం ఓటరు నమోదుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా మంజూరైన అభివృద్ధి పనులు పెండింగ్‌లో లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గణేష్,డీఆర్వో రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మావోయిస్టుల ప్రలోభాలకు లొంగకుండా ఉండాలి

## జిల్లా ఎస్‌పి జె.సురేందర్ రెడ్డి

## అటవీ గ్రామాల్లో పర్యటించిన జిల్లా ఎస్‌పి

**పలిమెల(కాటారం), సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
మావోయిస్టుల ప్రలోభాలకు లొంగకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి జె.సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎస్‌పి పర్యటించారు. జిల్లాలోని పలిమెల మండలంలోని ముకునూరు, గేర్రాయిగూడెం, ఇచ్చంపల్లి, నీలంపల్లి, సర్వాయిపేట, కామన్‌పల్లి గ్రామాల్లో ఎస్‌పి పర్యటించారు. గోదావరి నదితీరం, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పలిమెల మండలంలో ఎస్‌పి పర్యటించి అటవీ గ్రామాల ప్రజలకు పలు సూచనలు చేశారు. అనంతరం ముకునూరు, పలిమెల గ్రామాల్లో గల గుత్తికోయలకు దుప్పట్లు వారి పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్‌పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..విశ్వసనీయ సమాచారం ప్రకారం ఇటీవల జిల్లాలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని, అటవీ గ్రామాల ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మావోయిస్టులు ప్రలోభాలకు గురి చేసి చెడు మార్గం వైపు నడిపేలా ప్రోత్సహిస్తారని, అలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలీసులకు తెలియజేయాలని ఎస్‌పి కోరారు. ప్రజలు కేవలం శాంతి భద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలు వివరిస్తే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. యువకులు, ప్రజలు మావోయిస్టు కార్యకలాపాలకు దోహదపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రస్తుతం శాంతియుతంగా ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మావోయిస్టుల విప్లవ రాజకీయాలకు, హింసా పూరిత కార్యక్రమాలకు తావులేదన్నారు. మావోయిస్టుల ఆగడాలకు ఉనికికి అడ్డుకట్ట వేయడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. మావోయిస్టుల కదలికల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఎస్‌పి వెంట మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, పలిమెల, మహదేవపూర్ ఎస్‌ఐలు అరుణ్ కుమార్, రాజ్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.





# జాతీయస్థాయిలో కుంగ్‌ఫూ కరాటేపోటీల్లో పాలకుర్తి విద్యార్థుల ప్రతిభ



**పాలకుర్తి,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**
కాజీపేటలోని డీజిల్‌కాలనీలో ఆదివారంజపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓరుగల్లు కప్ రెండవజాయతీ స్థాయి ఓపెనింగ్‌కుంగ్‌ఫూ, కరాటే చాంపియన్ షిప్ 2022పోటీలలో మండలానికి చెందిన న్యూస్టార్ చైనీస్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి వివిధ విభాగాలలో బహుమతులు గెలుపొందారని న్యూస్టార్ చైనీస్ కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి మాస్టర్ గుగ్గిళ్ల దేవేందర్ తెలిపారు. అండర్ 12, 14సంవత్సరాల కటాస్ విభాగంలో బి.శాన్విక అభినాష్ గోల్డ్‌మెడల్ సాధించగా, కె.సాయిచరణ్ బి.క్రితిక సిల్వర్‌మెడల్ సాధించగా, గౌతంరెడ్డి బ్రాంజ్ సాధించారు. అదేవిధంగా అండర్ 12,14సంవత్సరాల స్పారింగ్ విభాగాలలో ఇ.రాకేష్, బి.శ్రీహర్ష, వినాయక్ గోల్డ్‌మెడల్‌సాధించగా ఎస్.సాఓఇత్ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ ఎండి.సలీంపాషా, టోర్నమెంట్ నిర్వాహకులు అభినందించారు.

# సమాజానికి ఉత్తమ పౌరులను అందించే బాధ్యత ఉపాధ్యాయులదే



ఐటీడీఏ పీఓ అంకిత్

**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త :**
సమాజానికి ఉత్తమ పౌరులను అందించే గురుత బాధ్యత ఉపాధ్యాయులదేనని ఐటీడీఏ పీఓ అంకిత్ (ఐఏఎస్) అన్నారు. సోమవారం గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీఓ అంకిత్ పాల్గొని డా. సర్వేపల్లి రాధకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు పీఓ అంకిత్ ఘన సన్మానం చేసి మెమెంటోలను అందజేశారు. అనంతరం పీఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో పాటు దేశ భక్తి, సమాజం పట్ల గౌవరం కలిగి ఉండేలా ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 67 మంది ఉపాధ్యాయులను పీఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఇఇ హేమలత, ఏఓ దామోదర్‌స్వామి, ఎస్‌ఓ రాజ్ కుమార్, డీడి పోచం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులది గౌరవప్రదమైన స్థానం

## రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**
దేశ భవిష్యత్తును నిర్ణయించే పౌరులను తయారుచేసే వారే ఉపాధ్యాయులని, గౌరవమైన, ఉన్నతమైన స్థానం కేవలం ఉపాధ్యాయులకే ఉంటుందని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గురుతరమైన భాధ్యతతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేయాలని తల్లిదండ్రుల తర్వాత గురువులపైననే విద్యార్థుల బాధ్యత ఉంటుందన్నారు. మంచి భవిష్యత్తుతో పాటు సంస్కారం నేర్పి సన్మార్గంలో నడిచేవిధంగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి కార్పొరేట్‌కు ధీటుగా ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు మౌళిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, మునిస్పల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై, ఆర్డీవో రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# నగదు బదిలీకి సానుకూలంగా స్పందించిన మంత్రి



**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో చేపపిల్లల విడుదల అలాగే గొర్రెలకు పీపీఆర్ వ్యాక్సిన్ పంపిణీలో భాగంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విచ్చేసిన సందర్భంగా జనగామ జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గొల్లకురుమలకు గొర్రెలు పంపిణీ బదులుగా నగదు ఇవ్వాలని కోరుతూ మంత్రికి వినతిప్రతం అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు మోటె దేవేందర్, జిలా కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలకు తావులేకుండా గొల్లకురుమలకు లబ్ధిజరగాలంటే నగదు బదిలీయే సరైన పరిష్కారమన్నారు. దళారుల ప్రమేయం లేకుండా రైతుబంధు, దళితబంధు లాగా డైరెక్టుగా గొల్ల,కురుమల అకౌంట్లలోకి నగదు బదిలీ చేయాలని డిమాండ్‌చేశారు. ఇందుకోసం జీఎంపీఎస్ ఆధ్వర్యంలో కలిసివచ్చే ప్రజా సంఘాలను రాజకీయ పార్టీలను కల్పుకుని నగదు బదిలీ సాధించే వరకు ఉద్యమి స్తామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య, మేకల మల్లేశం, ఎక్కల రాజబీరయ్య, ఆవుల ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా సఖి సెంటర్

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి,కేసు వర్కర్ హరిత పాల్గొని 5 రకాల సేవలను వివరించారు. మహిళా అబివృద్ధి కోసం శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో సేవలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కౌన్సిలింగ్ సహాయం,వైద్య,పోలీసు,తాత్కాళిక వసతి,న్యాయం సహాయాలపై 5 రకాల సేవలపై వివరిస్తూ చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలని తెలిపారు.గృహ హింస లైంగిక వేదింపులు పని చేసే చోట వేదింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణపై సఖి సెంటర్ పని చేస్తుందని చెప్పడం జరిగింది.24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నపుడు టోల్‌ఫ్రీ నం 08702452112 కు కాల్ చేస్తే బాదిత మహిళలకు తక్షణ సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏ రజిత,కేసు వర్కర్

## నిండు కుండలా గోపాల్ పెద్దచెరువు

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని గోపాల్‌పూర్ గ్రామ చెరువు దాదాపుగా 450 నుంచి 500 ఎకరాలున్న పెద్ద చెరువు నిండుకుండలా మారింది చెరువు నిండడం వల్ల చాపల పెంపకంతో పాటు పంట పొలాలకు అనుకూలంగా ఉంటాయని వల్భాపూర్, కోతుల నడుమ, జీలుగుల ఎల్కతుర్తి తదితర గ్రామాల్లో ఊట బావులు నిండి యాసంగి ఎర్రగాల్ వానకాలంతో పాటు రెండేళ్లవరకు పంట పొలాలకు ఊట బావుల ద్వారా నీరందుతుందని గోపాల్ పూర్ చెరువు నిండడం వల్ల పుష్కలంగా ఆదాయం పొందే విధంగా ఉంటుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులుచొరవ తీసుకొని తుమ్మచెట్లు ఎత్తర చెట్లు తొలగించి బోటింగ్ లాంటివి ఏర్పాటుచేస్తే గ్రామానికి ఆదాయం వచ్చే విధంగా ఉంటుందని పలువురు గ్రామస్తులుమీడియాకు వివరించారు.



# వరంగల్ వార్త

## బిజెపి సంక్షేమ పథకాలను ఆపమంటుంది

### మతం పేరుతో విషం చిమ్ముతుంది
### పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు
### అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు..
### ఎమ్మెల్యే ఆరూరి రమేష్



ఐనవోలు,సెప్టెంబర్05,ప్రభాతవార్త

బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఆర్థికంగా సహాయం చేయకపోగా సంక్షేమ పథకాలను ఆపమంటు ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. ఐనవోలు గ్రామ పంచాయితీ ఆవరణంలో నూతన ఆసరా పెన్షన్ల కార్డుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ జన్ను కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై 189మంది లబ్ధిదారులకు పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి మతం పేరుతో విషం చిమ్ముతూ ప్రజల మధ్య చిచ్చు పెట్టి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అప్రమత్తంగా ఉండాలన్నారు.సమైక్య పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమాలు ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాలను ప్రజలు బేరీజు చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెట్టమంటున్న అందుకు సీఎం కేసీఆర్ ఒప్పుకోవడం లేదని తెలంగాణపై కక్ష సాదింపుగా వ్యవహరిస్తుందన్నారు. నీళ్ళ, నిధులు, నియామకాల పేరుతో ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్ కొట్లాడి సాధించిన తెలంగాణ అంశంపై ప్రస్తావించారు.మన మట్టి బిడ్డ సీఎం కేసీఆర్ ప్రజల సమస్యలను దగ్గర నుండి చూసిన వ్యక్తి ్గా వారి సమస్యల పరిష్కారానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఎంపీపీ మార్నేని మధుమతి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ,ఎంపీటీసీ కొత్తూరి కల్పన, డిఆర్‌డివో శ్రీనివాస్‌కుమార్, డిపివో జగదీశ్వర్, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు, ఎంపీ డీవో వెంకటరమణ,మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఏవో కవిత, రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, దేవస్దానం మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లో చేరికలు...**

ఐనవోలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 300మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.చేరిన వారిలో ఉడుతగూడెం ఉపసర్పంచ్ కిరణ్ ్‌తో పాటు పలువురికి ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా 9ఏళ్ల పార్టీకి సేవలందిన తనకు తగిన ప్రాధాన్యం దక్కలేదన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి సముచిత స్దానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షకార్యదర్శులు శంకర్‌రెడ్డి,బుర్ర రాజశేఖర్‌గౌడ్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్,నందనం సొసైటి వైస్ చైర్మన్ చందర్‌రావు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సుదర్శన్



నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న అప్ప సుదర్శన్ గురుపూజోత్సవం కార్యక్రమంలో భాగంగా రవీంద్రభారతిలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సుదర్శన్ అందుకున్నారు.ఈ సందర్భంగా సుదర్శన్‌కు జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు,మండల అధికారి రమాదేవి,పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ప్రధానకార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు,హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల తిరుపతి రెడ్డి శ్రీహరి మరియు నడికూడ మండల ప్రజాప్రతినిదులు గ్రామ సర్పంచ్ ,పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారన్నారు.

## బెంగుళూర్‌లో సత్తాచాటిన ఫాతిమా గర్ల్స్



వరంగల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

8వ నేషనల్ లెవల్ కరాటే చాంపియన్‌షిప్ 2022 చిటోరియో కరాటే ఇండియా అకాడమీ బెంగుళూరులో జరిగిన కరాటే పోటీల్లో తెలంగాణ హన్మకొండ జిల్లా కాజీపేట ఫాతిమా గర్ల్స్ హైస్కూల్ మాస్టర్ ధన్‌రాజ్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలు కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చి బంగారు పథకాలు సాధించి తెలంగాణ ఓరల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారని టోర్నమెంట్ ఆర్గనైజర్ షిటోరియో కరాటే ఇండియా చిఫ్ చంద్రశేఖర్ అధికారికంగా ప్రకటించారు. ఈ పోటీలకు గాను పది రాష్ట్రాల నుంచి సుమారు 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఫాతిమా స్కూల్ సత్తాచాటిన విద్యార్థినులను మాస్టర్ ధన్‌రాజ్‌ను, సిస్టర్ ప్రిన్సిపల్ అరుణ కరస్పాండెంట్ అనిత అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### కార్పోరేటర్ గందె కల్పన నవీన్

పోచమ్మమైదానం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని 28వ డివిజన్‌కార్పోరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో గందె కల్పన నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర అన్న విషయాన్ని విదానయర్థులు మరవరాదన్నారు. చిన్నతనం నుంచి విద్యపట్ల శ్రద్ధ పెంచుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపుతోపాటు ఆర్థికంగా స్థిరపడతామన్నారు. నేటి ఆకర్షితలవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు పదో తరగతి వరకు కష్టపడి చదివితే ముందు భవిష్యత్ అంతా అద్భుతంగా ఉంటుందన్నారు. చదువుకునే వయసులో విద్యార్థులు ఇతర పనులపై కాకుండా కేవలం చదువే లక్ష్యంగాముందుకు సాగాలని అప్పుడే వారికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థి వయసులో చేసే పొరపాట్లే జీవితమంతా మనల్ని వెంటాడుతుంటాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## న్యాయమైన హక్కులకై ఎల్ఐసీ ఏజెంట్ల పోరాటం



పోచమ్మమైదానం, ప్రభాతవార్త

ఇన్సూ రెన్స్ రెగ్యూలేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం, ఎల్ఐసీ యాజమాన్యం ఎల్ఐసీ ఏజెంట్లకు వ్యతిరేకంగా ఈ మధ్యకాలంలో తీసుకుంటున్న పలు నిర్ణయాలకు వనయ తిరేకంగా సెప్టెంబర్ 1నుంచి ఎల్ఐసీ ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ములుగు రోడ్డులోని వరంగల్ 2 ఎల్ఐసీ కార్యాలయం ముందు ఏజెంట్లు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్రాంచ్ అధ్యక్షులు పబ్బా రాజ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్ఐసీ పాలసీ బోనస్ రేట్లు పెంచాలని, లోన్‌పై తీసుకున్న వడ్డీరేటు తగ్గించాలని, ప్రీమియంపై జీఎస్టీ తీసివేయాలని, ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్‌ను పెంచాలని 22 రకాల న్యాయపరమైన డిమాండ్లతో ఈ ఉద్యమం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ యాజమాన్యం ఎల్ఐసీ ఏజెంట్ల డిమాండ్‌లు నెరవేర్చే వరకు ఈ పోరాటం కొనసాగిస్తున్నామని ఎన్ని అవాంతరాలు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని తెలిపారు. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు తండా అశోక్, శ్రీనివాస్, నారాయణ, తిరుపతి రెడ్డి, కుమారస్వామి, రాజిరెడ్డి, వీరస్వామి, సతీష్, రాజేందర్,శ్రావన్, కోటేశ్వర్‌లతో పాటు సుమారు 300మంది ఏజెంట్లు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా వెంకటేశ్వర్లు

వేలేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని ఎంపీపీఎస్ ఎర్రబెల్లి పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న పిట్టల వెంకటేశ్వర్లు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కాగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్; జడ్పీచైర్మన్ ఎం.సుధీర్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయకుడుల చేతుల మీదుగా సోమవారం జిల్లా కేంద్రంలోఅవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును విద్యాశాఖ అధికారులు, పలువురు మండల ఉపాధ్యాయులు అభినందించారు.






## అజ్ఞాన అంధకారాన్ని

# రూపుమాపేది గురువు

### - డీఐఈవో బైరి శ్రీనివాస్

*జనగామ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*
జీవితంలో సరైన మార్గంలో నడిపించడానికి గురువు బోధనలు ఉపయోగపడతాయని, గురువే లేకపోతే అజ్ఞానం అనే చీకటిలోనే మనిషి కూరుకపోతాడని, ఆచార్యుడు ప్రమాదం నుంచి మనల్ని కాపాడే వ్యక్తికూడా అని డీఐఈవో బైరి శ్రీనివాస్ అన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బైరి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, కళాశాల సీడీసీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వ్యక్తికి జ్ఞాన బోధవల్ల జీవితానికి మార్గనిర్దేశం కలుగుతుందని, అది గురువు వల్లే సాధ్యం అన్నారు. అస్పష్టమైన ఆలోచనలు ఉండే వ్యక్తి పొగమంచులాంటి వాడని, పొగమంచు ప్రయాణం, అంధుడిప్రయాణం లాంటిదని, గురువు సమాచారం అందించి మద్దతు ఇచ్చి సహాయం చేస్తాడన్నారు. అనంతరం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సేతి నందినిపటేల్ మాట్లాడుతూ ప్రతీ సద్గురువు ఒకే లక్ష్యాన్ని కలిగి ఉంటారని, గురువులను గౌరవించి, ఆరాధించే నిజమైన విష్యులు విద్య లో పురోగమిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వస్కులశ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, రంగన్న, అప్జల్, నవ్యశ్రీ, శ్రీనివాస్, శంకర్, వరూధిని, కె.శ్రీనివాస్, ఇశ్రాత్, భాను, రేఖ, ప్రియ దర్శిని, ముక్తధీర్, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*లింగాలఘణపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*
డాక్టర్‌సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.నవీన్‌కుమార్ అధ్యక్షతన లింగాలఘణపురం మండలం కొత్తపల్లి



గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సర్వేపల్లిరాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోషిమాత పాల్గొని పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.శివకుమార్, జె.సీతారాం, విద్యాకమిటీ చైర్మన్‌పిట్టల పార్వతి, గ్రామపెద్దలు మంతెన మనోహర్, మడిపోజు కృష్ణమూర్తి, జనగాం ఉపేందర్, పిట్టల సిద్ధిరాజు, గునిగంటి కుమార్, జనగాం వంశీ, సంతోష్, చాట్ల శ్రావణ్, రాపాకభాస్కర్, దాసరి పరమేష్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు పాపన్నగౌడ్ పేరుపెట్టాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*
జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరుపెట్టాలని గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి యాకయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు రాజకీయంగా సామాజికంగా చాలా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని గౌడకులసు ్ధలు అందరికి నెలకు ఐదువేల రూపాయల పెన్షన్ అందించాలని ఆయన డిమాండ్‌చేశారు. పదివేల కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటుచేసి ఆదుకోవాలని అన్నారు. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయిపాపన్న కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

## స్వచ్ఛ గురుకులం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*
జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట మహిళా గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలలో సోమవారం స్వచ్ఛ గురుకులం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినులు అధ్యాపక బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రియ, వైస్‌ప్రిని ్సపల్ రజిత, అధ్యాపకబృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



**- స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**
డివిజన్‌కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 5నుంచి 11వరకు నిర్వహించే స్వచ్ఛ గురుకుల ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతీరోజు నిర్వహించే ఈ కార్యక్రమంలో మొదటిరోజు సోమవారం చెత్తసేకరణ చేయడం, పాడైన ఫర్నీచర్ అలాగే నిరూపయోగమైన వస్తువులు తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ తాటికొండ




సురేష్‌కుమార్ పాల్గొని స్వచ్ఛగురుకులం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, వైస్‌ప్రిన్సిపాల్ ఎ.సమ్మయ్య, జూనియర్ వైస్‌ప్రిన్సిపాల్ జయందర్, పీడీ శ్రీనివాస్, ఎం.రవీందర్, డి.శంకర్, చిలువేరు ఆనందరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జనగామలో గణపతికి లక్ష ఉండ్రాళ్లు

*జనగామ కల్చరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*
జనగామ జిల్లాకేంద్రంలోని స్వర్ణకళామందిర్ వెనుక వీధిలో జైగణేశ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ మహాగణపతికి మహానైవేద్యంగా ఒకలక్ష ఒకటి ఉండ్రాల్లు భారీ నైవేద్యం సమర్పించారు. స్వామివారికి ఇష్టమైన ఉండ్రాళ్లను మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో తయారుచేసి స్వామివారికి మహా నైవేద్యంగా పెట్టారు. ఈ కార్యక్రమంలో వనిత, సుజాత, లలిత, మంజుల, పద్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

**- గణేష్‌మండపాల వద్ద మహాఅన్నదానం..:**
**పాలకుర్తి:**
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని పలు గణేష్ మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలకేందర్రంలోని గుడివాడ చౌరస్తా శాంతినగర్, ముదిరాజ్‌కాలనీ, గౌడకాలనీ, అంబేద్కర్ కాలనీలలో మహా అన్నదానకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడుపి.నవీన్‌కుమార్, సర్పంచ్ యాకాంతరావు, ఎంపీటీసీలు ఎడవెల్లి పురుషోత్తం, పుష్పలీల, కమిటీ బాధ్యులు కాటబత్తిని రమేష్, దుర్గాప్రసాద్, చిట్యాలరఘు, సోమేశ్వర్, వెంకట్, రాజు, నవీన్, వెంకటేశ్వర్లు, సుధాకర్, రాజు, మధు, సోమన్న, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.



## అర్హులందరికి పెన్షన్లు మంజూరు చేయాలి

*జనగామటౌన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*
జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్హులందరికి పెన్షన్లు మంజూరు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి సోమవారం వినతిప్రతం అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అర్హులైన వారందరికి పెన్షన్లు మంజూరు చేయాలని ఆగస్టు 15 వరకు తెరాస ప్రభుత్వం పెన్షన్‌దారులకు డబ్బులు బ్యాంకులో వేస్తామని చెప్పారని కానీ ఇంతవరకు లబ్ధిదారులకు గుర్తింపుకార్డులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వెంటనే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమచేయాలని, అర్హులందరికిపెన్షన్లు మంజూరు చేయాలన్నారు. గత మూడుసంవత్సరాల క్రితం పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇటీవల పెన్షన్ మంజూరుకార్డులు జారీచేశారు కానీ అర్హులైనటువంటి చాలామంది మున్సిపల్‌కు వెళ్లితే మీసేవకు పొమ్మంటున్నారని, మీసేవకువెళ్లితే ఆప్షన్ లేదని పంపించేస్తున్నారన్నారు. తక్షణమే పెన్షన్ కోసం ఆప్షన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగాల కళ్యాణి, కౌన్సిలర్ బాల్దెకమలమ్మ, పీఏసీఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, యూత్‌కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షుడు మజీద్, మహేశ్వరం శ్రీనివాస్, సౌడ మహేష్, పిట్టలరాజు, సుల్తాన్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల జీవనవృత్తికి నష్టంచేసేవారిపై చర్యలు తీసుకోవాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*
మత్స్యకారుల జీవన వృత్తికినష్టం కలిగించి చెరువుకు గండికొట్టి నీళ్లను ఖాళీ చేయడంపై తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలంలోని పడమటికేశ్వాపూర్‌గ్రామంలో మత్స్యసొసైటీకి సంబంధించిన 108ఎకరాల జయాల చెరువును కొంతమంది తూము పగులకొట్టి చెరువులోని నీళ్లను కాళీ చేస్తుండటాన్ని సందర్శించిన రమణ విలేకరులతో మాట్లాడుతూ సీఎంకేసీఆర్ వేలకోట్లుపెట్టి తెలంగాణలోనీటి ప్రాజెక్టులు కట్టిస్తుంటే కొంతమంది అక్రమంగా నిండుగానిండిన చెరువులను గండికొట్టి నీళ్లను వృధాగా వదిలేస్తూ ఆ చెరవుఉలో ఉన్న చేపలు పట్టుకుని బతుకుతున్న మత్స్యకారుల పొట్టలు కొట్టడం అన్యాయం అన్నారు. ఈవిషయాన్ని నీటిపారుదల శాఖ డీఈ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పోలీస్‌అధికారులకు తూము పగులకొట్టిన వారిపై ఫిర్యాదు చేసి రెండునెలలైనా ఫలితం లేకపోయిందన్నారు. మీడియా ద్వారా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి, గ్రామసర్పంచ్‌కు విజ్ఞప్తిచేస్తూ చెరువులో పూర్తిస్థాయిలో నీళ్లుఉండేలా చర్యలు తీసుకుని మత్స్యకారుల జీవన వృత్తిని కాపాడాలని కోరారు. సమావేశంలో కోట్ల పుష్పలత, గంగరబోయిన మల్లేశ్, గంగరబోయిన సుధాకర , గంగరబోయిన శ్రీను, తుమ్మల మహేందర్, చింతకాయల రామనర్సయ్య, నిర్సంహా, నవీన్, పరమేవ్వర్, గణేష్, కనకయ్య పాల్గొన్నారు.



# అలసిన జీవితాల్లో కొంగొత్త వెలుగులు

**-జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**
**-సంబురపడ్డా ఆసరా లబ్ధిదారులు**
**-మండలాల్లో ఫించన్ కార్డుల పంపిణీ వేగవంతం**





**కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

అలసిన జీవితాల్లో కొంగొత్త వెలుగులు నింపాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర సర్కారు, సిఎం కేసిఆర్ 57ఏండ్లు నిండిన వారికి ఫించన్‌లను మంజూరు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆసరా ఫించన్ కార్డుల పంపిణీలో జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ఫించన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని నిరుపేదల జీవితాలకు భరోసా కల్పిస్తూనే సరికొత్త పథకాలకు శ్రీకారం చుడుతూనే తాజాగా 57ఏండ్లు నిండిన వారికి సైతం 'ఆసరా' ఫించన్‌లను అందజేసి అండగా నిలిచిందన్నారు. కొత్త ఫించన్‌ల పంపిణీతో ఊరురా ఊరురా పండుగ వాతావరణం కనిపిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. అర్హులను గుర్తించి మంజూరు పత్రాలను అందిస్తుండడంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తంమవుతోందని పేర్కొన్నారు. వయస్సు తగ్గించి ఫెన్షన్ ఇస్తుండడంతో ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారన్నారు. దీంతో ఎక్కడా చూసినా కానీ ఆసరా ఫించన్‌ల గురించిన సంబురాలే అగుపిస్తున్నాయన్నారు. సిఎం కేసిఆర్ ఆసరా పథకం కింద నిరుపేదలకు కొండంతా అండగా నిలుస్తున్నారన్నారు. ఆసరా ఫెన్షన్ అందే ప్రతి ఇంటికి పెద్ద కొడుకై నిలుస్తున్నాడన్నారు. ఆసరా ఫెన్షన్ పొందాలంటే 60 ఏండ్లు ఉండాలనే నిబంధనను సిఎం కేసిఆర్ మార్చేశారన్నారు. అనంతరం ఫెన్షన్ లబ్ధిదారులకు ఫెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ యం.మల్లిఖార్జున్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపిడి అంజయ్య, పెన్షన్ ఏపిఓ మంజుల, యంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి-రమేష్, బండం రాజమణి, సర్పంచ్‌లు తోట రాధమ్మ, అంగజాల అశోక్ కుమార్, నిట్టూరి శేఖర్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఫించన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

**మహాముత్తారంలో...**

మహాముత్తారం మండలంలో మంజూరైన ఆసరా ఫించన్‌లను సోమవారం మండలకేంద్రంలో పంపిణీ చేశారు. ఎంపిపి రత్నం సుబద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆసరా ఫించన్ కార్డులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, తహాశీల్దార్ పాలకుర్తి మాధవి, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, జెడ్పీటీసీ శారధ, సర్పంచ్‌లు మందల లత-రాజిరెడ్డి, దూలం మల్లయ్య గౌడ్, ముక్కెర నవీన్ గౌడ్, రత్నం బక్కయ్య, కొర్ర వినోద-జగపతి నాయక్, గంట వనజ-కొండల్ రెడ్డి, మొక్క రాజేశ్వరి-నర్సయ్య, మేడిపల్లి సాంభా-దుర్గాప్రసాద్, లక్ష్మి, యంపిటీసీ సురేష్, వసంత, పంచాయతీ కార్యదర్శులు, ఫించన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

**మల్హార్‌లో..**

మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన ఫెన్షన్ కార్డులతో పాటు మంజూరీ పత్రాలను ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..ఫెన్షన్‌లు మంజూరు కానీ అర్హులైన లబ్ధిదారులకు తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు 782నూతన ఫెన్షన్‌లు మంజూరైనట్లు, మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీల వారిగా నేటి నుండి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన ఫెన్షన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలను కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహామూర్తి, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, తాడిచర్ల ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, వార్డు సభ్యులు బండి స్వామి తదితరులు పాల్గొన్నారు.

**మహదేవపూర్‌లో..**

మండలంలోని చంద్రుపల్లి, అన్నారం, మద్దులపల్లి, పలుగుల, సూరారం, పెద్దంపేట, రాపెల్లికోట, ఏన్కపల్లి గ్రామ పంచాయతీలలో తెలంగాణ ప్రభుత్వంచే నూతనంగా జారీ చేసిన ఆసరా ఫించన్‌లకు సంబంధించిన ఫించన్ పత్రాలను ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు వేమునూరి రమాదేవి, కోరాల సునీత, మానెం లక్ష్మయ్య, నాగుల లక్ష్మారెడ్డి, కుర్సం సత్య, తమ్మిడి కిష్టయ్య, కాటవేన రాజక్క, యంపిటీసీలు మడక తిరుమల, మంచి నీళ్ల దుర్గయ్య, రేవెళ్లి మమత, బీసుల జయశ్రీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విఆర్ఏల ప్రాణాలు పోతున్నా పట్టదా..?

**-మరణించిన విఆర్‌ఏలకు క్రొవ్వత్తులతో నివాళి**



**మల్హార్‌రావు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

విఆర్‌ఏల డిమాండ్ల సాధన కోసం గత 43రోజులుగా నిరవధిక ధీక్షలు చేస్తూ మనోవేధనకు గురై కొందరూ విఆర్‌ఏలు ప్రాణాలు కోల్పయిన ప్రభుత్వానికి చలనం లేకపోవడం శోచనీయమని విఆర్‌ఏల జాక్ జిల్లా కన్వీనర్ ఏనుగు రాజబాబు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తాడిచర్లలో 43వ రోజు ధీక్షలో భాగంగా మరణించిన విఆర్‌ఏల ఆత్మశాంతి కలుగాలని క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఇప్పటికే 22మంది విఆర్‌ఏలు మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయారని ఐన ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడిన చందంగా వ్యవహారించడం దారుణమన్నారు. సిఎం అసెంబ్లీలో ప్రకటించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఊహించని రీతిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విఆర్‌ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు, జేఏసీ మండల ఛైర్మన్ నారా మధూకర్, కో-ఛైర్మన్ నారా రామచంద్రం, విఆర్‌ఏలు స్వర్ణలత, కుమార్, వెంకటలక్ష్మి, మహర్షి, శ్రీనివాస్, మానస, రవి, అంకమ్మ, రాజేష్, శారమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## డీలర్లు ఎరువులను ఎమ్మార్పి ధరలకే విక్రయించాలి

**-జిల్లా వ్యవసాయాధికారి యం.విజయ్ భాస్కర్**

**మహాముత్తారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

డీలర్లు ఎరువులను ఎమ్మార్పి ధరలకే విక్రయించాలని, ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి యం.విజయ్ భాస్కర్ అన్నారు. సోమవారం మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి, కొర్లకుంట గ్రామాల్లో గల ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. రైతులకు వారు అడిగిన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు. ఎరువుల చట్టం నియమనిబంధనలు పాటించని డీలర్లపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈతనిఖీల్లో మండల వ్యవసాయాధికారి కె.సతీష్ పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు కల్పించాలి

**-గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**

**మహాముత్తారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీ, బిసీ అభ్యర్థులకు రిజర్వేషన్‌లు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ సోమవారం డిమాండ్ చేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ రిక్రూ ట్‌మెంట్‌ల లో నెలకొన్న సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో అభ్యుదయ వాదులను ప్రగతిశీల వివిధ ప్రజా సంగాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అన్యాయానికి గురైన అభ్యర్థులు అధైర్యపడొద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని శాంతియుతంగా రాజ్యాంగబద్ధంగా పోరాటాలు చేసి హక్కులను రక్షించుకుందామని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మండలకేంద్రంలో సహ చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపలిలన వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఉందన్నారు. రాధ కృష్ణన్ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వడ్లకొండ పవన్ గౌడ్, దేవుని అశోక్, వేముల రవీందర్, నరేష్, అనిల్, శ్రీనివాస్, రాజు, రమేష్, విజేందర్ పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం మండలంలోని ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ సాయి వాణీ విద్యానికేతన్ ప్రయివేటు పాఠశాల, మల్లారం, వల్లెంకుంట, కొయ్యూరు, పెద్దతూండ్లలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..సర్వేపల్లి రాధాకృష్ణ మంచి విద్యావేత్త ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయా పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యలో మహాఅన్నదాన కార్యక్రమం

**-పాల్గొన్న వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్**

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ 39వ డివిజన్ ఏకశిలా నగర్ సాకరాశికుంటలోని శ్రీ లక్ష్మిగణపతి ఉత్సవ కమిటీ తరుపున పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ఏఈసీపీ గిరికుమార్ కలకోట, మిల్స్‌కాలనీ సీఐ ముస్క శ్రీనివాస్, స్థానిక కార్పోరేటర్ సిద్ధం రాజు హాజరై గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంగా దగ్గరుండి మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్థానికులకు వడ్డించడంతో పాటు కమిటీ సభ్యులు, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం గణపతి ఉత్సవ నిర్వాహకులు ఏసీపీ గిరికుమార్, సీఐ శ్రీనివాస్, కార్పోరేటర్ సిద్ధం రాజులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కిషోర్, కమటం వేణుగోపాల్, విజయ్‌కుమార్, శ్రీమన్నారాయణ, ప్రకాష్, శ్రీనివాస్, ప్రవీణ్, సంజయ్, అనిల్, అఖిల్, సతీష్, రాజన్ నాగేంద్ర, అనిల్ కుమార్, పవన్ కమిటీ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

భీమదేవరపల్లిలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎల్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీపీజక్కుల అనిత రమేష్ ముఖ్య అతిథిగా హాజరై గురుపూజోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులో అజ్ఞానం అనే అంధకారాన్ని విద్య ద్వారా జ్ఞానాన్ని అందించి భవిష్యత్తుకు వెలుగుబాట ఏర్పరిచే వాడే గురువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎమ్మార్‌లో ఘనంగా గణపతి నిమజ్జన వేడుకలు





**మల్హర్‌రావు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ సంస్థ ఆధ్వర్యంలో మైన్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణేషునికి ప్రాజెక్టు వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి వేద పండితుల మంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా హోమ, కలశ పూజలను ఘనంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా గణపతి మండపం వద్ద తాడిచర్ల, లక్ష్మీనరగ్, చిన్నతూండ్ల మహిళా కోలాట కళాకారులతో సాంస్కృతిక నృత్యాలు చేశారు. మంచిర్యాల నుండి వచ్చిన భజన మండలి సభ్యులతో సామూహిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గణపతి నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించి కంపెనీలోని కార్మికులను చల్లగా కాపాడాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో మైన్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనీయర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సిపిఆర్ఓ వెంకట్, హెచ్ఆర్ డిజియం రవి కుమార్, సేఫ్టి అధికారి సురేష్ బాబు, విటిసీ మేనేజర్ ఆర్సీ రెడ్డి దంపతులు, సియస్ఆర్ సూపర్ వైజర్స్ బొబ్బిలి నరేష్, రావుల రాహుల్, నారమల్ల నవీన్, నరేష్, హెచ్ఆర్ సిబ్బంది అప్పారావు, అమర్‌నాథ్ రెడ్డి, గంగునాయుడు, రత్నేష్, కార్మికులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రోత్సవాలు



**-కనుకునూర్‌లో కన్నుల పండువగా హోమం**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన బచ్చు నరసింహరావు**

**మహాముత్తారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

గణపతి నవరాత్రోత్సవాలను ఊరురా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా సోమవారం మహాముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామంలోని వినాయక మండపంలో ఆర్యవైశ్యులు బచ్చు నరసింహరావు ఆధ్వర్యంలో ఘనంగా హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పిల్ల పాపలతో సుఖంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని గణపతి దేవునికి హోమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీకట్ల లింగయ్య గౌడ్, బచ్చు నరసింగారావు దంపతులు, భూపతి రమేష్ దంపతులు, భూపతి సదానందం దంపతులు, బొడిగే రమేష్ దంపతులు హోమం నిర్వహించి అనంతరం గణపతి దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ అనిత దేవికి బెస్ట్ టీచర్ అవార్డ్

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ అనితాదేవికి టీచర్స్ డే సందర్భంగా ఆమెకు జిల్లా టీచర్స్ డే సందర్భంగా అవార్డు రావడం మండల టీచర్స్ అసోసియేషన్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆనందకరమని తెలియజేశారు. ఈ సందర్భంగా అనితాదేవి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పిల్లలపట్ల విద్యావిధానం పట్ల ఇంకా బాధ్యత పెరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ అవారునడ రావడం వల్ల కస్తూర్బా పాఠశాల అధ్యాపకులకు సిబ్బందికి పిల్లలకే చెందుతుందని ఆమె తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోకస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్**



**కాశిబుగ్గ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కాశిబుగ్గ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ నాలుగో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడుచుక్క ప్రశాంత్ నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలు 2022 సెప్టెంబర్ 14, 15, 16 తేదీలలో మొదటిసారిగా ఉద్యమాల పురిటిగడ్డ అయిన కరీంనగర్ జిల్లాలో నిర్వహించబోతున్నాం దీనిని జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను మేధావులను కోరారు. ఈ మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చాల సుదీర్ఘంగా చర్చించ బోతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుంచి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రతి ఏటా కోతలు వస్తూ విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేశారన్నారు. ఏ ఒక్క విద్యార్థి కూడా సకాలంలో స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్‌నస రావడంలేదని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కేవలం నెలకు 1500 మెస్ కాస్మోటింగ్ చార్జీలు రావడం జరుగుతుంది, దీనివల్ల విద్యార్థులకు ఏ విధంగా పౌష్టికాహారం అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభ సందర్భంగా ప్రతి విద్యార్థికి నెలకు రూ. 3వేల మెస్ కాస్మోటింగ్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేయబోతున్నామన్నారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకొచ్చేంత వరకు పోరాటాలు చేస్తామన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులు మేధావులు విద్యార్థులు ప్రతి ఒక్కరు హాజరయి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, జగన్, రమేష్, శ్రీనివాస్, కిరణ్, కృష్ణ పాల్గొన్నారు.

# దేశ నిర్మాతలు గురువులే

**- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
దేశంలోని ప్రతి వ్యక్తిని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారందరూ ఈ స్థానంలో ఉన్నారంటే గురువులు నేర్పిన విద్యతోనే సాధ్యమైందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ గురువులను పూజిస్తూ తల్లిదండ్రులను దైవంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**మండలంలోని**

మండలంలోని లక్ష్మీపురం బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎండీ షఫీయుద్దీన్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. భద్రునాయక్, ఉపాధ్యాయులు మౌనిక, శ్రీదేవి, కృష్ణమూర్తి, ఎండీ రఫీ, హేమాన్ రెడ్డి, కిరణ్ కుమార్, లావణ్య, శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని పత్తిపాక గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహ ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్‌ను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



# ఆసరా ఫించన్లలో అవకతవకలు

**- బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి**

*దంతాలపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
ప్రభుత్వం ప్రతి నెల దివ్యాంగులు, వితంతులు, వృద్ధులు, చేనేత, బిడి కార్మికులు, కల్లుగీత కార్మికులకు మంజూరు చేసే ఆసరా ఫించన్లలో కొంతమంది అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు అవకతవకలకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బట్టు నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రదంలోని సూర్యాపేట, వరంగల్, ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో సుమారు రెండు గంటల సేపు రవాణా స్థంభించింది. అనంతరం పోలీసు, రెవెన్యూ అధికారులకు అక్కడకు చేరుకొని ఆసరా ఫించన్లలో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని, అందుకు అధికారుల సహకారం కూడా ఉంటుందని ఆరోపించారు. మండలంలో దాట్ల, గున్నెపల్లి, ఆగపేట, దంతాలపల్లి గ్రామాలలో ఆసరా ఫించన్లు మంజూరైన క్రమంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. వీటిపై బాద్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్మినేని సతీష్, యాకయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, వెంకన్న, తదితరులు ఉన్నారు.



# ఏజెంట్ల సమ్మెతో స్థంభించిన లావాదేవీలు

*మహబూబాబాద్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
గత కొంతకాలంగా జీవిత భీమా రంగ సంస్థ (ఎల్ఐసీ)ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తున్న క్రమంలో సంస్థలో పనిచేస్తున్న ఏజెంట్లు దేశవ్యాప్తంగాఆ ఆందోళనకు దిగారు. దానిలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టగా లావాదేవీలు స్థంభించిపోయాయి. ఈ సందర్భంగా లియాఫీ 1964 వరంగల్ డివిజన్ కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ అనుబంధ సంస్థగా అనేక సంవత్సరాల నుండి ఎంతోమంది పేద కుటుంబాలలో పాలసీల ద్వారా తోడ్పాటునందిస్తున్న ఎల్ఐసీ సంస్థను ప్రైవేట్‌పరం చేయడం కుట్రలో భాగమేనన్నారు. సంస్థ ద్వారా పాలసీలు తీసుకున్న లబ్ధిదారులు ఋణాలు తీసుకుంటే వాటిపై కూడా అధిక వడ్డీ పెంచడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నిర్ణయాలను కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ బ్రాంచ్ లియాఫీ అధ్యక్షులు బి. రాంచందర్, మాజీ అధ్యక్షులు వై. శ్రీరాములు, మాజీ సెక్రటరీ ముత్యం వెంకటేశ్వర్లు, చీకటి రామ్మూర్తి, ఆర్. పురుషోత్తం, జెబి. రమణ, ఎండీ. రబ్బాని, కె. ఈశ్వర్ కుమార్, బి. శ్రీనివాసా చారి, జైపాల్ రెడ్డి, వెంకన్న, దశరథం, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఋణాలు మాఫీ చేయాలి

*డోర్నకల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
రైతులకు ఇచ్చిన పాత ఋణాలను ఒకేసారి మార్పు చేసి కొత్త ఋణాలను మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్‌కె. బాబన్న, యాస వెంకటనారాయణ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, దేశ ప్రజల ఆకలి తీర్చే రైతులు బ్యాంకు ఋణాలు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నకిలీ విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి రైతులు నష్టపోతున్నారని, ఇలాంటి వ్యాపారస్తులపై తగు చర్యలు చేపట్టాలన్నారు. నేడు జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నున్నా ఉపేందర్, మేదరమెట్ల సత్యం, గుండు నాగన్న, పేరాల వెంకన్న, హలావత్ లింగ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు సేవలు మరువలేనివి

*మరిపెడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సేవలందిస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలో వాసవీ క్లబ్ కార్యాలయంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆవిర్భావం సందర్భంగా ఈ నెల 6న అంతర్జాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా మండల జర్నలిస్టులకు, ఉత్తమ ఉపాధ్యాయులకు సిల్వర్ స్టార్, కేజీజిఎఫ్ దాతలకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, జానకిరాములు, జి. నాగేశ్వరరావు, చందు, భరత్ కుమార్, శ్రీనివాస్, సురేష్, కాంతారావు, జర్నలిస్టులు ఉప్పలయ్య, విష్ణు, నాగేందర్, లచ్చయ్య, తిరుమలరావు, ఉపేందర్,పాల్గొన్నారు,.






# హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులుగా శ్రీరాం పుల్లయ్య ఎన్నిక

*తొర్రూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్లు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులుగా శ్రీరాం పుల్లయ్య ఎన్నికైనట్లు ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో పట్టణానికి చెందిన శ్రీరాం పుల్లయ్య ఎన్నికవటం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాం పుల్లయ్య మాట్లాడుతూ హమాలీ మిల్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా పెరిగిన ధరలకనుగుణంగా ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించేటట్లుగా చర్యలు తీసుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. రాష్ట్రంలో 4 లక్షల మంది ఎగుమతి, దిగుమతి హమాలీ కార్మికులు ఉన్నారని, అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటుచేస్తే వారి కుటుంబాలు బాగుపడతాయన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకై ఉపాధ్యాయుల పాత్ర

**- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**

*కురవి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
మండల కేంద్రంతో పాటు మండలంలోని కురవి, కాంపల్లి, సూదనపల్లితో పాటు పలు గ్రామాల్లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్, కురవి హైస్కూల్ నందు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో కష్టంతో కూడుకున్న పని అని, భావితరాలకు ఉజ్వల భవిష్యత్తును అందించే విద్యార్థులను తీర్చిదిద్దే వృత్తిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, మాధవ్, తాతారావు, బానోత్ విజయ్, ఎండీ అంజత్ పాషా, కె. భిక్షం, శంకర్, శాంతాకుమారి, సత్యప్రసాద్, సోమేశ్వర్, శ్రీలక్ష్మి, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి తోటను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

*కురవి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*
మిర్చి తోటను ధ్వంసం చేసిన బానోత్ సక్రాం నాయక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న డిమాండు చేశారు. సోమవారం మండలంలోని నల్లెల గ్రామ శివారు సూర్యా తండలో ధ్వంసమైన మిర్చి తోటను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితురాలు బానోత్ నాను తన పంటను ధ్వంసం చేశారని పిఎస్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోవటం లేదని మిర్చితోట ధ్వంసమైనందున దాదాపు లక్ష రూపాయలు నష్టపోయానన్నారు. ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండు చేయాలన్నారు. లేనట్లయితే పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, సింధు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అటోమీటిక్ స్టాటర్లు తొలగించాలి : విద్యుత్ ఏఈ

**నెల్లికుదురు, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

రైతులు తమతమ వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్నటువంటి బావులు,బోర్ల విద్యుత్ మోటర్లకు బిగించిన అటోమీటిక్ స్టాటర్లను స్వచ్ఛంధంగా తొలగించాలని స్ధానిక విద్యుత్ ఏఈ స్వదేష్‌కుమార్ రైతులకు సూచించారు .సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ. ...రైతులు తమతమ వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్నటువంటి బావులు,బోర్ల విద్యుత్ మోటర్లకు ఆటోమిటిక్ స్టాటర్లు బిగించుకోవడం వలన విద్యుత్ వచ్చిపోయినప్పుడు ఒక్కసారే అస్టాటర్లన్నీ ఎత్తుకోవడం వలన సబ్‌స్టేషన్‌లో ఉన్నటువంటి నియంత్రణ పరికరాలపై

లోడుపడి వేడెక్కి,పరికరాల జీవితకాలం తగ్గిపోవడంతో ఇబ్బందులు ఎదురౌతున్నాయన్నారు.ఈ క్రమంలో ఆటోమిటిక్ స్టాటర్లను తొలగించి ప్రతి విద్యుత్ కనెకన్షన్‌కు 3కెవిఆర్ కేపాసిటర్లను అమర్చుకోవాలన్నారు.దీనితో విదు య్త్ హెచ్చుతగ్గులు వచ్చినప్పటికి కెపాసిటర్లు నియంత్రించి మోటర్‌కు సక్రమంగా విద్యుత్ పంపటంతో మోటర్‌కు కూడ రక్షణ ఉంటుందన్నారు.ఈ క్రమంలో తాము చెప్పినా రైతులు అటోమిటిక్ స్టాటర్లను తొలగించుకోని యెడల తమ విద్యుత్ సిబ ్బందితో విద్యుత్‌శాఖ పక్షాన మేమే తొలగించాల్సి ఉంటుందన్నారు.మండలంలోని ఎస్ఎస్-3/63కెవిఎ ట్రాన్సు ఫార్మర్ కింద ఉన్నటువంటి రైతుల మోటర్లకు అమర్చిన అటోమిటిక్ స్టాటర్లను తొలగింపు కార్యక్రమాన్ని మొదలు పెట్టామన్నారు.రైతులు సహకరించి మేము రాకముందే మీరే మీమీ అటోమిటిక్ స్టాటర్లను తొలగించుకుని సహకరించాలని కోరారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**నెల్లికుదురు, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5ను పురష్కరించుకుని మండలంలోని వివిద పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురికి మండల కేంద్రంలోని అమూల్య గార్డేన్‌లో ఎంఈఓ గుగులోతు రాము ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు.మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు.మండలంలోని చిన్నముప్పారంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో పాఠశాల కరస్పాన్‌డెంట్ కాలేరు శ్రీనివాస్,ఎచ్ఎం కారుపోతుల యాదగిరిలతోపాటు పాఠశాల అద్యాపకులను ఉప్పలయ్య, మహేందర్,సత్యనారాయణలను విద్యార్థులు శాలువాలతో సన్మానించారు.

**పెద్దవంగరలో........**

పెద్దవంగర : మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం ఆయా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.గట్లకుంట గ్రామ యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ , సర్పంచ్ చింతల భాస్కర్,ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ మంచి విద్యావేత్త ఉపాధ్యాయ వృత్తికే వన్నే తెచ్చిన మహనీయుడని కొనియాడారు.అనంతరం ఉపాధ్యాయులకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం,మంజుల,స్వరూప, ఇందిర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అదే విదంగా ఎక్స్ రోడ్డులో గల ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు సోమవారం ఘనంగా నిర్వహి ంచారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు సత్యనారయణ పూలమాలలు వేసి నివాళి ఆర్పించారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు కుండవా కప్పి పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి మంచి తత్వవేత్త,రాజనీతజ్ఞుడు,ఆదర్శ అధ్యాపకుడని తెలియజేశాడు. విద్యార్థులందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూల్ బస్సులు ఢీ

**పెద్దవంగర,సెప్టెంబర్ 05,ప్రభాతవార్త**

ఓ ప్రైవెటు సంస్థలకు చెందిన పాఠశాల బస్సు ఎదురుగా పోతున్న మరో బస్సును ఢీ కోట్టింది.ఈ సంఘటన మండలంలోని బోమ్మకల్ గ్రామ పరిధిలోని సర్పంచ్ తండా దగ్గర జరిగింది.ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పింది.ఒ స్కూల్ బస్సులో లిఫ్ట అడిగి ఎక్కిన నిమ్మల అంయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా,ఇద్దరు ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.సేకరించిన వివరాల ప్రకారం తోర్రురలోని ఓ ప్రైవెట్ విద్యాసంస్థకు చెందిన పాఠశాల బస్సు పోచారం గ్రామంలో విద్యార్థులను ఎక్కించుకొని పోతున్న క్రమంలో మరో ప్రైవేట్ విద్యా సంస్థకు చెందిన బస్సు అదే రూటులో వెళ్తుంది.సింగిల్ రోడ్డు కావడం , రెండు వైపుల పంట కాలువులు ఉండడంతో బస్సు తప్పుకోవడం కష్టమైంది.ఈ సందర్భంగా ఒ స్కూల్ బస్సు డ్రైవర్ రెడ్డబోయిన శ్రీనివాస్ వేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ వెనుక నుండి ఢీకొట్టాడు.ఈ ఘటనలో పాఠశాల విద్యార్థులు గాయపడ్డారు.

**గ్రామస్థులు,తల్లిదండ్రులు ఆగ్రహం...**

రెండు బస్సుల్లోని విద్యార్థులు భయంతో కేకలు వేయడంతో స్థానికులు వచ్చి వారి తల్లిదండ్రులకు సమాచారం అంది ంచారు .విసయం తెలుసున్న ఏఎస్సై కుమారస్వామి సిబ్బందితో వచ్చి వివరాలు సేకరిం చారు.ఎవరిని పడితే వారిని డ్రైవర్లుగా చేర్చుకుని పిల్లల జీవితాలతో చెలగాట మాడుతారా అని మండ ిపడ్డారు.ప్రమాదానికి గురైన బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేస్తామని తెలిపారు.




## వరంగల్‌కు బస్‌వేళలు మార్చాలి

**నెల్లికుదురు, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

మండలంలోని చిన్ననాగారంలో నైట్‌హాల్టు చేసి వరంగల్‌కు వెళ్ళే బస్ వేళలు మార్చాలని కోరుతూ మండలంలోని చిన్ననాగారం గ్రామస్తులు బిసి సంఘం మండల అధికార ప్రతినిధి పంజాల వాసుదేవగౌడ్,వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ గౌడ్,సామాజిక సేవకులు శ్రీనివాస్‌లు సోమవారం మహ-బాద్ ఆర్టీసి డిఎం కల్పనకు వినతి పత్రం అందచేశారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ...చిన్ననాగారం నుండి ఉదయం 4.30ని.లకు బస్సు బయలుదేరే సమయాన్ని ఉదయం 5.50నిమిషాలకు మార్చాలన్నారు.అదే విదంగా మానుకోట నుండి రాజులకొత్తపెల్లికి సెటిల్ సర్వీస్ బసు ్సను తారసింగ్ బావి,చిన్ననాగారం మీదుగా ఇనుగుర్తి వరకు పొడగించాలని డిఎం కోరినట్లు తెలిపారు.ప్రయాణీకులు డిఎం వరంగల్ కల్పించిన బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అయా గ్రామాల ప్రజలకు సూచించారు.మారుమూల గ్రామప్రజలు సైతం వరంగల్‌కు పోవడానికి బస్సు సౌకర్యం కల్పించిన డిఎం కల్పనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్నారు.




# తొర్రూరు వార్త



## పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఎన్నిక

**నెల్లికుదురు, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం హైద్రాబాద్ గౌరవ అధ్యక్షులు రంజిత్ ,ఈసి సభ్యులు లక్ష్మికాంత్‌లు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. ..తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల నెల్లికుదురు మండల ఫోరం ఎన్నిక మా నేతృత్వంలో నిర్వహించగా ఏకగ్రీవంగా ఎన్నికచేయబడిన కమిటీ వివరాలను తెలియచేస్తున్నా మన్నారు. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షులుగా కె వెంకటేశ్వర్లు (నెల్లికుదురు కార్యదర్శి),గౌరవ అధ్యక్షులుగా దర్గయ్య,ట్రెజరర్‌గా ఎండి అమ్జద్ అలీ,ఉపాద్యక్షులుగా జి మంగా ్న,ఎండి రఫీ,జాయింట్ కార్యదర్శిగా బి సతీష్,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సమర్జిత్ కుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.



## ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు

**నర్సింహులపేట, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

హాక్కుల సాధనకోస ఉద్యమించాలి తప్పా,ఆత్మహత్యలు ద్వార సమస్యలు పరిష్కరించబడుతాయని ఆత్మహాత్యలు చేసుకోవడం సరికాదని తహశీల్దార్ విజయ కుమార్ అన్నారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు తమ సమస్యలను పరిష్కరి ంచాలని కోరుతూ విఅర్ఏలు చేస్తున్న అందోళనలో బాగంగా కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామానికి చెందిన విఅర్ఏ అశోక్ తమ సమస్యలను పరిష్కరించబడవని మనస్థాపం చెంది ఆత్మహాత్య చేసుకోవడం బాదాకరం అన్నారు.అనంతరం విఅర్ఏలు ఏర్పాటు చేసిన సంతాపసభలో నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో మండల విఅర్ఏల జేఏసీ అధ్యక్షులు శేఖర్,ఉప్పలయ్య ,జనార్దన్,మల్సూ ర్,అలీ,మోహన్,దివ్య,వెంకన్న,వెంకట్‌నారాయణ,అబ్బాస్, ఇమ్రాన్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుని సన్నిధిలో మహా అన్నధానం

**నర్సింహులపేట,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**

మండలంలోని పెద్దనాగారం గ్రామంలో గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని సన్నిధిలో మహా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించిగా స్థానిక ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ బొబ్బ సంజీవరెడ్డి,సర్పంచ్ హూలీ నాయక్,ఉప సర్పంచ్ ఉప్పలయ్య,తెరాస మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వంశీనాయక్,నాయకులు లింగన్న, వీరస్వామి, గోపా,శ్రీనివాస్,శంకర్,రవి,రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం

**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలో మూడు సంవత్సరాలుగా ఉపాధిహామీ నిధులు వెచ్చించి చేపట్టిన నిర్మాణ పనులను కేంద్ర అధికారుల బృందం పరిశీలించింది. రెండు రోజుల పాటు మండలంలో పర్యటించిన ఈ బృందం మట్టెవాడ, అప్పరాజుపల్లి, తీగలవేణి, గూడూరు గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన పనుల రికార్డులను, చేసిన పనులను పరిశీలించింది. సెంట్రల్ లెవల్ మానిటరింగ్ టీంగా పిలువబడే ఈ బృందంలో ఢిల్లీ నుండి వచ్చిన అధికారులు ఇద్దరు ఉండగా వారి వెంట పంచాయతిరాజ్, ఉపాధిహామీ శాఖల అధికారులు పనుల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలకు సంబంధించి మూడు సంవత్సరాలుగా ఉపాధిహామీ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను తీసుకున్న అధికారులు ఒక్కో పంచాయతిలో ఐదేసి పనుల చొప్పున ఎంపిక చేసుకొని పరిశీలించారు. రోడ్లు, వైకుంఠదామాలు, డంపింగ్‌యార్డులు, రైతువేదిక భవనాల నిర్మాణాలను పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో సీనియర్ మేట్లు, కూలీలతో మాట్లాడిన కేంద్ర బృందం అధికారులు వారి జాబుకార్డులను పరిశీలించి వారికి కల్పించిన పనిదినాల గురించి అడిగి తెలుసుకున్నారు. చేసిన పనులకు చెల్లింపులు సకాలంలో జరిగాయా లేదా అన్నదానిపై కూడా అడిగి తెలుసుకున్నారు. కాగా మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో ఉపాధి పనుల చెల్లింపులకు సంబంధించి అక్కడి కూలీలు తమ ఇబ్బందుల గురించి అధికారుల ముందు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. చేసిన పనులకు సకాలంలో చెల్లింపులు జరగడం లేదని ఆరోపించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా గూడూరు గ్రామపంచాయతిని సందర్శించిన కేంద్ర అధికారులను సర్పంచ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. అనంతరం పనులను పరిశీలించిన అధికారులు గ్రామపంచాయతి కార్యాలయంల ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధిహామీ మేట్స్‌తో మాట్లాడారు. ఈ బృందం వెంట ఇజిఎస్ ఎపిడి దయాకర్, పిఆర్ డిఇఇ రాజలింగం, ఎఇ యశ్వంత్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంపిఓ ప్రసాదరావు, ఇంచార్జి ఎపిఓ బన్సీలాల్, టిఎలు, ఎఫ్ఎలు, ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవం

**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ, ప్రవైటు విద్యాసంస్థలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరై అవార్డులు స్వీకరించగా మండలంలోని విద్యాసంస్థలలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. పూల దండలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ఎంతో అభిమానంతో తమ గురుభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఎస్ఎంసి ప్రతినిధులు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు కూడా తమ ఉపాధ్యాయులను కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కారాలు చేసారు.



## ఆశ్రమోన్నతపాఠశాలలో వైద్య శిబిరం

**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం గిరిజన బాలుర ఆశ్రమోన్నతపాఠశాలలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. శిబిరంలో 82 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా 11 మంది విద్యార్థులు జ్వరంతో భాధ పడుతున్నట్లు గుర్తించి వారికి కోవిడ్ టెస్టులు కూడా చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. విద్యార్థులందరు కోవిడ్ నిబంధనలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కలిగించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు సాయినాథ్, సురేష్, హెచ్ఇఓ లోక్యా, సూపర్‌వైజర్ గణేష్‌లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఏడి కృష్ణమూర్తి

**మరిపెడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

గొర్రెల, మేకల పెంపకందారులు ఉచిత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడి కృష్ణమూర్తి కోరారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో మండల వెటర్నరీ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో గొర్రెల, మేకల పెంపకం దారులకు 2వ విడత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ 2వ విడత గొర్రెల పంపిణీకి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక యూనిట్‌కు ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తం చెల్లించినప్పుడే ధరఖాస్తులు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లపల్లి సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, గంగయ్య, దర్గయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**చిన్నగూడూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

విద్యార్థులందరూ బాధ్యతగా విద్యాభివృద్ధిపై పట్టుదలతో కృషి చేసినప్పుడే భవిష్యత్తులో అనుకున్న స్థాయిలో ఉంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎ. రెహ్మాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వోన్నత పాఠశాల సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ తన జీవితాన్ని వెలుగుబాటలు వేసి అక్షర యోధులుగా నిలిచారన్నారు. విద్యార్థులందరూ ఉన్నతమైన భావాలు అలవర్చుకొని భవిష్యత్తులో ఎదగాలని కోరారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయరాజు, నాగేశ్వరరావు, సత్యం, సురేష్, సతీష్, రేణుకాదేవి, శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, రఘుపతి, పుష్పలీల, సోని, సతీష్ కుమార్, శ్రీలత, విద్యార్థులు, పాల్గొన్నారు.






## కొల్లాపురం వాసికి డాక్టరేట్

**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన చాగంటి మీనయ్య కెయుసి నుండి డాక్టరేట్ పొందారు. ఉన్నత విద్యను అభ్యసించి ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేటు కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న మీనయ్య కాకతీయ విశ్వవిద్యాలయంలోని చరిత్ర విభాగంలో 'ద రోల్ ఆఫ్ మద్దికాయల ఓంకార్ ఇన్ ద లెఫ్టిస్ట్ మువ్‌మెంట్ ఇన్ తెలంగాణ' అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచి డాక్టరేట్ ప్రకటించింది. ఈమేరకు సోమవారం విశ్వవిద్యాలయం నుండి ఈ సమాచారం అందుకున్నట్లు మీనయ్య తెలిపారు. కెయు ప్రొఫెసర్ కె.విజయబాబు పర్యవేక్షణలో ఈ పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. తమ గ్రామ వాసికి డాక్టరేట్ లభించడం పట్ల కొల్లాపరం గ్రామ సర్పంచ్ పిన్నింటి సుధాకర్‌రావు హర్షం వ్యక్తం చేసారు.

## అవార్డు అందుకున్న ఏజెన్సీ ఉపాధ్యాయులు

**గంగారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతమైన గంగారం మండలంలోని పలు పాఠశాలలకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా సోమవారం అవార్డులు అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరిని ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అవార్డులు అందుకున్నారు. వారిలో మండలంలోని రేపల్లెవాడ జిపిఎస్ హెచ్ఎం ముడిగ రాంచందర్, మడగూడెం ఎహెచ్ఎస్ తెలుగు ఉపాధ్యాయుడు ఇర్ప స్వామి, మడగూడెం ఎహెచ్ఎస్ పిడి వాసం కొమ్మయ్య, కుందనపల్లి ఎస్‌జిటి ఈసం సారయ్యలు ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై సన్మానం పొందిన ఉపాధ్యాయులను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.



## బిజెపి నాయకుల దళితులపై కపట ప్రేమను మానుకోవాలి

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

దళితుల పట్ల వివక్షత చూపే బిజెపి నాయకుల కపట ప్రేమను మానుకోవాలని టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు, నాయకులు గత కొద్ది రోజులుగా దళితుల పట్ల కపట ప్రేమను చూపుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా దళితుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పాటుపడాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రాధ, సుధారాణి, గురుమూర్తి, బాలక్రిష్ణ, ఏలేందర్, సుగుణ, రమ, ఎల్లమ్మ, పాల్గొన్నారు.



# గురుకులాల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్ర గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ఏడేళ్ల కాలంలో గురుకులాల విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని, అందుకే ప్రతి గురుకులాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకుంటున్నామని రాష్ట్ర గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలతో పాటు సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో చేపట్టిన స్వచ్ఛ గురుకులం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కె. శశాంకతో కలిసి ఈ నెల 5 నుండి 11 వరకు నిర్వహించే వారోత్సవాలలో భాగంగా మొక్కలు నాటి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రను కూడా పోషించాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం సమర్థవంతంగా పనిచేయాలన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులకు తెలియచేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జెడ్పీ చైర్పర్సన్ ఆంగోతు బిందు, తహాశీల్దార్ నాగభవాని, జిల్లా శిక్షణా కలెక్టర్ పరమర్ పింకేశ్వర్ కుమార్ లలిత్ కుమార్, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, ఆర్సీవో రాజ్యలక్ష్మి, డిడి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# భద్రత చర్యలు కట్టుదిట్టం చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** ఈవీఎం గోదాంల వద్ద అధికారులు భద్రతా చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంలను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాంలో భద్రపరచిన రికార్డులను సిసి టీవి పనితీరును పరిశీలించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఎలక్షన్ సూపరింటెండెంట్ అనూరాధా భాయి, డిప్యూటీ సూపరింటెండెంట్ జె. శ్యామ్ కుమార్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# విద్యలో జిల్లాను నెంబర్‌వన్ స్థాయిలో నిలపాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** విద్యలో జనగామ రాష్ట్రంలో పదవస్థానంలో ఉందని, నంబర్‌వన్ స్థానంలో నిలుపాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. సోమవారం సూర్యాపేట రోడ్డులోని ఎన్‌ఎంఆర్ గార్డెన్‌లో స్వర్గీయ మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున కలిసి శాలువాకప్పి ప్రశంసాపత్రం, మెమోంటోలు అందచేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ తాను విద్యనభ్యసించిన పర్వతగిరిలో ఉపాధ్యాయులను కలిసి వచ్చానన్నారు. జనగామ జిల్లా ఆదర్శ జిల్లాగా అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకపోతుందని, ఒకప్పుడు జిల్లా కరువుతో అల్లాడి పోయిన సందర్భాలు కూడా మంత్రి గుర్తుచేశారు. విద్య అత్యంత ప్రధానమైనదని, 500కోట్లతో జిల్లాకు మెడికల్‌కళాశాల మంజూరు చేయించుకోగలిగామన్నారు. నాణ్యమైన విద్యకు పేరుందని, ఢిల్లీని ఆదర్శంగా తీసుకోవడం జరిగిందని, ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడం విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను గురి ్తంచగలిగామని జిల్లాలో పాఠశాలలను ఎంపిక చేసి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్నివసతులు కలి ంచి నాణ్యమైన విద్యకు ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. దేశంలోనే ఉపాధ్యాయులు అత్యధిక విద్యావంతులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారన్నారు. మన ఊరు, మనబడి కార్యక్రమం కింద పాఠశాలలను ఏడువేల కోట్లతో అంచెలంచెలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల్లో డిగ్రీస్థాయిలో బాలుర రెసిడెన్షియల్ కళాశాలలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక 317ఉత్తర్వులతోజిల్లాకు వెయ్యిమంది ఉపాధ్యాయులు రావడంతో ఉపాధ్యాయుల కొరత తీరినట్లు అయ్యిందన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఆంగ్లమాధ్యమం ప్రాధాన్యత ఇచ్చి విద్యను బలోపేతం చేస్తున్నామన్నారు. తొలిమెట్టు కార్యక్రమంతో విభిన్న కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో పదవ స్థానంలో నిలవడంతో ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్‌లో నెంబర్‌వన్ స్థానానికి చేర్చాలని కోరారు. ప్రతీ విద్యార్థికి ఉపాధ్యాయులు విద్యలో చెరగని ముద్ర వేసారని అందుచేత ఏస్థాయికి ఎదిగిన ఉపాధ్యాయుడు విద్యార్థికి గుర్తుండిపోతారన్నారు. ఎమ్మెల్యే ్యరాజయ్యమాట్లాడుతూ తాను ఒకపుపడు దారితప్పిన విద్యార్థిని అని తనను గాడిలోపెట్టిన ఘనత ఉపాధ్యాయునికే దక్కుతుందన్నారు. గురువులేని విద్య అంధకారం లాంటిదని, ఉపాధ్యాయులను ఎన్నటికీ మరువలేమన్నారు. అనంతరం విద్యార్థినులు చేసిన సాంప్రదాయాన్ని నృత్యాలు మాట్లాడే బొమ్మ వంటి కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కె.రాము, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# పేదల పక్షపాతి కేసీఆర్

## ఎంపీ మాలోత్ కవిత



**మరిపెడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతికి చెందిన ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు 57 సం॥లు దాటిన వారందరికి ఆసరా ఫించన్లు మంజూరు చేస్తున్నామని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి అధ్యక్షతన నూతనంగా మంజూరైన 452 మంది లబ్ధిదారులకు ఆసరా ఫించన్ల గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ముందుగా సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాలులో జరిగిన కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. ఆవరణలో మొక్కలు నాటారు. 15 లక్షల రూపాయల నిధులతో కొనుగోలు చేసిన వైకుంఠ రథమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 57 సం॥లు నిండిన వారందరికీ ఆసరా ఫించన్లు మంజూరు చేస్తున్నామన్నారు. అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపి వెంకన్న, కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ** సోమవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ప్రజావాణీ ద్వారా వచ్చిన ధరఖాస్తులను పరిశీలి ంచి తగు చర్యలు తీసుకొని ప్రజలకు వెంటనే సేవలు అందించాలన్నారు. ఈ సోమవారం నాడు ప్రజా వాణి కార్యక్రమంలో(78)ధరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యరాణి, రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, డిఆర్డివో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, తజిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలందరికీ తప్పని సరిగా ఆల్బెండాజోల్ మాత్రలను ఇవ్వాలి




**ములుగు టౌన్, ప్రభాతవార్త** జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ సెప్టెంబర్ 15న తప్పని సరిగా ఆల్బెండాజోల్ మాత్రలను ఇచ్చి నులి పురుగులను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ మీటింగ్ జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లాకు సంబంధించిన జిల్లా అధికారులు జిల్లా రెవెన్యూ

## జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

అధికారి, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రాజెక్టు ఆఫీసర్, జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్, జిల్లా ఇంటర్ మీడియట్ ఆఫీసర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిప్యూటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, జిల్లా ట్రైబెల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, జిల్లా మాస్ మీడియా అధికారి మొదలగు అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణలో సంబంధిత శాఖలు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.